తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం \ ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
ప్రజాజ్యోతి తెలంగాణ | గురువారం 26 డిసెంబర్ 2024 | పేజీలు-17

## గుంతల నుండి హయత్ నగర్ బస్ స్టేషన్‌కు మోక్షం ఎప్పుడో?



లక్షలాదిమంది ప్రయాణికులను నిత్యం వారి గమ్యస్థానాలకు చేర్చుతూ ప్రయాణికుల మనసులో చెరగని ముద్ర వేసుకొని ప్రయాణికుల ఆదరాభిమానాలు చూరగొన్న ఆర్టీసీ సంస్థ కొందరు అధికారుల నిర్లక్ష్యంతో ఆర్టీసీ సంస్థ ప్రతిష్ట మసకబారుతుందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.

# మెదక్ చర్చితో తనకు విడదీయరాని అనుబంధం



తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

లిక్రిస్టమస్ వేడుకలు, మెదక్ చర్చి 100 సంవత్సరాల వేడుకల్లో ముఖ్య అతిథిగా హాజరైన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి

లిచర్చిలో ప్రత్యేక ప్రార్థనలు

లిమెదక్ చర్చిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**సంగారెడ్డి , డిసెంబర్ 25 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి:-**

మెదక్ చర్చితో తనకు విడదీయరాన్ని అనుబంధం ఉందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అన్నారు. బుధవారం మెదక్ సిఎస్ఐ లో జరిగిన క్రిస్టమస్ వేడుకలు చర్చి ఏర్పటై 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా జరిగిన శతాబ్ది వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మెదక్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, అటవీ శాఖ మంత్రి కొండ సురేఖ, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ గౌడ్, మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావ్, మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ లు పాల్గొన్నారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం - మిగతా 2లో

### హిందుత్వాన్ని అంతం చేయడానికి కొన్ని శక్తులు చేస్తున్న

## ప్రయత్నాలు నీటిమీద బుడగలవంటివే

హిందువుల రక్షణ కోసం ప్రతి గ్రామంలో బజరంగ్ కమిటీ వేస్తాం

లవ్ జిహాద్ నుండి అమ్మయిలను కాపాడడానికి బజరంగ్ దళ్ అండగా ఉంటుంది

గోమాతల రక్షణ కోసం ప్రాణాలను తెగించి నిరంతరం పోరాడుతాం.

గత 20ఏడ్ల నుండి 90 లక్షల గోవులను రక్షించాం.

శివాజీ, భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ నడచిన బాటలోనే నడుస్తాం...

జోగిపేటలో త్రిషూల్ ధీక్ష సందర్భంగా అఖిల భారత బజరంగ్ దళ్ సంయోజక్ నిరజ్ దొనేరియా



**అందోలు, డిసెంబర్25 (ప్రజాజ్యోతి):**

హిందుత్వాన్ని అంతం చేయడానికి కొన్ని వర్గాలు వారు శతవిధాల ప్రయత్నం చేస్తున్నారని, అలాంటి వారు చేస్తున్న ప్రయత్నాలు నీటిమీద బుడగలవంటివే ఎవరు ఏం చేసినా హిందూత్వం తన మనుగడను చాటుతుందని జోగిపేటలో - మిగతా 2లో

### మున్సిపాలిటీలో యెన్కెపల్లి వద్దు

## గ్రామపంచాయతీ ముద్దు

అనే నినాదాలతో యెన్కెపల్లి బిజెపి బిఆర్ఎస్ నాయకులు

వ్యవసాయంపై ఆధారపడే రైతులు మా యెన్కెపల్లి

మా పల్లెలలో డొక్కా ఆడుతేనే గాని రెక్క ఆడే పరిస్థితి

కూలి నాలి చేసుకునే పేద కుటుంబకులు ఉండే గ్రామాలు మున్సిపాలిటీ చిచ్చు వద్దు

మా గ్రామాలను బంజారాహిల్స్ జూబ్లీహిల్స్ వాళ్లతో పోటీ కాదు వాళ్లతో పాటు పన్నులు కట్టలేము

-2లో



# మున్సిపాలిటీ లో యెన్కెపల్లి  వద్దు గ్రామపంచాయతీ ముద్దు

**మొయినాబాద్ డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి)**

చేవెళ్ల నియోజకవర్గం లోని మొయినాబాద్ మండల పరిధిలోని యెన్కెపల్లి. హిమాయత్ నగర్. అజిత్ నగర్. చిలుకూర్. పెద్ద మంగళారం. సురంగల్. బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు కుమ్మరి రాము మాట్లాడుతూ.. మొయినాబాద్ ఏడు గ్రామాలను మున్సిపాలిటీగా చేయాలని ప్రభుత్వం నిర్ణయాలు. తీసుకోవడం సరికాదని. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ప్రజా పాలన .ప్రజల కోసం ప్రజల అభిప్రాయం కోసం. పెట్టాడు. ఈ మొయినాబాద్ మండలంలో ఉన్న ఏడు గ్రామాల కోసం కూడ. ప్రజాపాలన ప్రజా సేకరణ ప్రజల అభిప్రాయం తెలుసుకున్న తరువాత ముందుకు వెళ్లాలని. ప్రభుత్వం ప్రజల నిర్ణయం తీసుకున్న తరువాత ముందుకు వెళ్లాలని సూచించారు. పచ్చని పల్లెల్లో మున్సిపాలిటీ చిచ్చు వద్దని గ్రామ పంచాయతీలుగానే ఉండనివ్వాలని మున్సిపాలిటీ కావాలని ఏ ప్రజలు కోరలేదని... ఇష్టానుసారంగా మున్సిపాలిటీకి చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుని ప్రజల గొంతు. కోయవద్దని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కుమ్మరి రాము, అన్నారు. మొయినాబాద్ లోని ఏడు గ్రామాలను మున్సిపాలిటీగా ఏర్పాటు చేస్తున్నామని ప్రభుత్వం చేసిన ప్రకటనను వ్యతిరేకిస్తూ బిఆర్ఎస్ నేతలు మాకు మున్సిపాలిటి వద్దు గ్రామ పంచాయతీలే ముద్దు అని వివాదాలు చేస్తూ బుధవారం యెన్కెపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. ప్రభుత్వం నిర్ణయానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య ఏకపక్షంగా వ్యవహరించి మొయినాబాద్ లోని ఏడు గ్రామాలతో మున్సిపాలిటీ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చే ప్రభుత్వం చేత ప్రకటిన చేయించారని అన్నాడు. మున్సిపాలి కావాలని ఏ ప్రజలు స్థానిక ఎమ్మెల్యేను కోరారని, ఎవరి అభిప్రాయాలను పరగణిలోనికి తీసుకోకుండ ఎలా మున్సిపాలిటి చేస్తారని చెప్పారు. హైదరాబాదులో అతి సమీపంలోమొయినాబాద్ ఉన్నప్పటిక జీవో 111తో మండలంలోని గ్రామాలు ఇంకా ఆ దూరంగా ఉన్నాయని, మండలంలోని ప్రజలు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారని అన్నారు. ప్రస్తుతం



మండలంలోని ప్రజలకు ఉన్న ఆదాయం మేరకు సాధారణ జీవిత గడుపుతున్నారని, మున్సిపాలిటీ వస్తే పన్నుల భారాన్ని ఎలా భరిస్తారని ప్రశ్నించారు.మొయినాబాద్ మండల ప్రజలు స్థానిక ఎమ్మెల్యేకు ఓట్లు వేయలేదా..? ప్రజల ఓట్లతో ఎమ్మెల్యేను అయినా అనే భావన ఉంటే ప్రజలు అభిప్రాయాలను తీసుకునే వారని అన్నారు. మున్సిపాలిటి కంటే ముందు మొయినాబాద్ మండల ప్రజల మీద 111ను సడలించి గత ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 89ను అమలు చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చి ఎమ్మెల్యే తమ చిత్తశుద్ధి చాటుకోవాలని డిమాండ్ చేశారు. ముందుగా జీవో 111ను పూర్తిగా ఎత్తివేసి అప్పుడు మున్సిపాలిటిని ఏర్పాటు చే నిర్ణయం తీసుకోవాలని అన్నారు. మున్సిపాలిటి వలన ప్రజలు ఎలాంటి ప్రయోజనం లేదని ఎవరి లబ్దికోసం ఎవరి ప్రయోజనాల కోసం మున్సిపాలిటి చేస్తున్నారని ప్రశ్నించారు. మున్సిపాలిటి వద్దు అని అధికార పార్టీ నుంచే తీవ్ర వ్యతిరేకత వస్తుందని, ఆ పార్టీతో పాటు అన్ని పార్టీలు వ్యతిరేకిస్తున్నాయని చెప్పారు. ప్రభుత్వం తమ నిర్ణయం మార్చుకోకుంటే అన్ని పార్టీలు కలిసి ఉద్యమం చేపడుతామని, అఖిల పక్షం కలిసి త్వరనే ఉద్యమ కార్యాచరణ చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని బిజెపి బిఆర్ఎస్ నాయకులు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.ooooo

# హిందుత్వాన్ని అంతం చేయడానికి కొన్ని శక్తులు చేస్తున్న ప్రయత్నాలు నీటిమీద బుడగలవంటివే

-మొదటిపేజీ తరువాయి

త్రిషూల్ ధీక్ష సందర్భంగా అఖిల భారత బజరంగ్ దళ్ సంయోజక్ నిరజ్ దొనేరియా ఉద్ఘాటించారు. హిందువులను మతం మార్చడానికి కొన్ని శక్తులు అనేక కుట్రలు చేస్తున్నాయని, హిందూత్వ వినాశనమే ఎజెండాగా పని చేస్తున్న వారి ఆటలు బజరంగ్ ఉన్నంతవరకు మనలేరన్నారు. ఇతర మతాల వారు హిందువులను మత మార్పిడులకు పాల్పడుతూ సనాతన ధర్మ వినాశనానికై దాడులు చేస్తున్నారని అలాంటి దుశ్చర్యలను అడ్డుకోవాల్సిన ప్రభుత్వం చేష్టలుడిగి ప్రవర్తిస్తూ హిందువులను వేదిస్తుందని అన్నారు. పైగా హిందూ సంఘాల ఆధ్వర్యంలో ఏ కార్యక్రమాన్ని చేయకుండా హిందువులని అడ్డుకునే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ధర్మ కార్యక్రమం చేయడానికి కోర్టుకు వెళ్ళవలసిన పరిస్థితి రాష్ట్రంలో ఏర్పడిందని వాపోయారు. భజరంగ్ దళ్ హనుమంతుడి సైన్యం అని,



ఎంతటి కఠినమైన కార్యాలైనా సులువుగా చేస్తూ ధర్మ రక్షణలో, దేశ సేవలో నిరంతరం ముందుంటుందని అన్నారు. పట్టణంలో అట్టహాసంగా బజరంగ్ దళ్ శౌర్య యాత్ర –పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్న బజరంగ్ దళ్ సభ్యులుజోగిపేట మున్సిపల్ పట్టణంలో బుధవారం బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శౌర్య యాత్ర అట్టహాసంగా కొనసాగింది. జైశ్రీరామ్ అనే నినాదాలతో పట్టణమంతా మార్మోగాయి. భారత్ మాతాకీ జై అంటూ ర్యాలీ ముందుకు కదిలింది. పట్టణంలోని వాసవి కళ్యాణ మండపం నుంచి ప్రారంభమైన శౌర్య యాత్ర ర్యాలీ క్లాక్ టవర్, గౌని చౌరస్తా, బసవేశ్వర, హనుమాన్ చౌరస్తా, అంబేద్కర్ చౌరస్తాల మీదుగా దారి పొడవునా ఈ ర్యాలీ కొనసాగింది. పెద్ద ఎత్తున ఆయా గ్రామాల నుంచి బజరంగ్ దళ్ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చి ఈ ర్యాలీలో పాల్గొన్నారు. పట్టణమంతా కాషాయం జెండాలతో కమ్మేసింది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఉండేందుకు సంగారెడ్డి డిఎస్పి సత్తయ్య ఆధ్వర్యంలో గట్టి పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అద్యక్షుడు పవన్ కుమార్, క్షేత్ర బజరంగ్ దళ్ సంయోజక్, దర్మప్రసార్ సహ ప్రముఖ్ మధురనేని సుభాష్ చందర్, ప్రాంత బజరంగ్ దళ్ సంయోజక్, విభాగ్ సంఘటన కార్యదర్శి పుట్టి మల్లేశం, జిల్లా దర్మప్రసార్ ప్రముఖ్ మ్యాదరి దివాకర్, జిల్లా బజరంగ్ దళ్ అధ్యక్షుడు ప్రభుకుమార్ గౌడ్, బజరంగ్ దళ్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ చర్చితో తనకు విడదీయరాని అనుబంధం



-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భక్తులను ఉద్దేశించి  ాట్లాడారు. మెదక్ చర్చి శతాబ్ది ఉత్సవాలు ఘనంగ నిర్వహించుకోవడం సంతోషం గా ఉందన్నారు. ప్రజలందరికి భక్తులందరికీ క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపారు. వందేళ్లు పూర్తి చేసుకుని మెదక్ చర్చి ఒక గొప్ప దేవాలయంగా గుర్తింపు పొందింది అన్నారు. అలాంటి చర్చి అభివృద్ధికి అవసరమైన నిధులు మా ప్రభుత్వం విడుదల చేసింది అన్నారు. ఈ చర్చికి తనకు గొప్ప అనుబంధం ఉంది అని పీసీసీ అధ్యక్షుడుగా ఇక్కడికి వచ్చి ఏసుక్రీస్తు ఆశీస్సులు తీసుకున్నానని అప్పుడు జరిగిన బహిరంగ సభలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే తాను వచ్చే ఏడు ముఖ్యమంత్రి హెూదాలో చర్చికి రానున్నట్లు ఆరోజే తెలిపిన తెలిపినట్లు గుర్తు చేశారు. ఇచ్చిన మాట ప్రకారం శతాబ్ది ఉత్సవాలతో పాటు భక్తులతో క్రిస్మస్ జరుపుకోవాలనే ఇవాళ ఇక్కడకు వచ్చినట్లు తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో దళిత, గిరిజన క్రైస్తవులకు అత్యధిక లబ్ది జరుగుతుందన్నారు. పేదలకు అందించే 200 యూనిట్ల ఉచిత విద్యుత్ లోనూ వారికి ఎక్కువ మంది లబ్ధి పొందుతున్నట్లు తెలిపారు. ఆనాడు క్రిస్టియన్ మెషినరీలు విద్య, వైద్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించినట్లు తెలిపారు. ఆ స్ఫూర్తితో కాంగ్రెస్ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్ మెంట్, రాజీవ్ ఆరోగ్యశ్రీ ని తీసుకొచ్చింది అన్నారు. ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వం అని పేదల సంక్షేమం కోసం ఎన్నో పథకాలు చేపట్టినట్లు తెలిపారు. మెదక్ జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళుతుంది అన్నారు. అందులో భాగంగా 2918.50 లక్షలతో మెదక్ చర్చి లో వివిధ అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఎంపీ సురేష్ శెట్కార్మ, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి ,ఎల్లారెడ్డిఏం ఎల్ ఏ మదన్ మోహన్ రావు, ఎమ్మెల్సీ రఘోత్తమ రెడ్డి, శాసనసభ్యులు మదన్ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ చంద్రపాల్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సుహాసిని రెడ్డి, తదితరులు సిబ్బంది పాల్గొన్నారు.

## బద్వేలులో ఘనంగా మాజీ మంత్రి వీరారెడ్డి 24,వ వర్ధంతి

**వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి**

**బద్వేలు :** బద్వేల్ లో బుధవారం దివంగత మాజీమంత్రి బి వీర రెడ్డి 24 వ వర్ధంతి వేడుకలు ఎంతో ఘనంగా జరిగాయి వీరారెడ్డి కుమార్తె మాజీ ఎమ్మెల్యే విజయమ్మ కుమారుడు టిడిపి సమన్వయకర్త రితేష్ కుమార్ రెడ్డి విజయమ్మ భర్త డాక్టర్ రవి కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు జరిగాయి వీరంతా వీరారెడ్డి ఘాట్ వద్ద ఆయన విగ్రహానికి నివాళులు అర్పించారు టిడిపి పోలేట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులు రెడ్డి ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే లింగరెడ్డి పాటు ప్రముఖ రైల్వే కాంట్రాక్టర్ కూటమి నేత సూర్యనారాయణ రెడ్డి బద్వేలు బిజెపి నేత రోశన్న బద్వేలు నియోజకవర్గంలోని ఏడు మండలాల తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు వీరారెడ్డి వర్ధంతి వేడుకల్లో పాల్గొన్నారు వీరితోపాటు బద్వేలు టిడిపి పట్టణ గ్రామీణ అధ్యక్షులు వెంగళరెడ్డి రవి కుమార్ రెడ్డి ప్రముఖ కాంట్రాక్టర్ నందగోపాల్ రెడ్డి పోరుమామిళ్ల సర్పంచ్ సుధాకర్ నాయుడు తెలుగుదేశం పార్టీ నాయకులు ఝాన్సీ పెద్ద ఎత్తున తెలుగుదేశం పార్టీ మహిళ నాయకురాలు నాయకులు పాల్గొన్నారు

# మనుస్మృతిని దగ్ధం చేద్దాం సమానత్వాన్ని చాటుదాం

- మనుదర్మం అమలు కాదు.రాజ్యాంగం అమలు చేయాలి
- డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి

రాయపోల్ డిసెంబర్ 25 ప్రజా జ్యోతి

మనుధర్మశాస్త్రం ముసుగులో రాజ్యాంగంపై విష ప్రచారాన్ని తరమికొట్టాలని 98వ మనుస్మృతి దహన దినోత్సవంలో బాగంగా బుధవారం అనంతరావుపల్లిలో మనుస్మృతి దగ్ధం చేసిన సందర్భంగా డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రామాయణంలో శంబుకుడు శూద్రులకు చదువు నేర్పుతున్నడని బ్రహ్మణులు ఫిర్యాదు చేస్తే రాముడు శంబుకుని తలనరికాడన్నారు. విలు విద్యలో అర్జునుడిని మించి పోయినందుకు గురువు కాని గురువు ద్రోణాచార్యుడు ఏకలవ్యుని బొటన వేలును గురిదక్షిణగా తీసుకున్నడన్నారు. ప్రతిభ ఉంటే మనువాదులకే ఉండాలి తప్పా శూద్రబిఅతిశూద్ర బహుజన సమాజానికి మనుధర్మ శాస్త్రం ప్రకారం ఉండకూడదన్నారు. భారతదేశంలో తరతరాలుగా మానవ హక్కులను మనుధర్మ శాస్త్రం హరించిందన్నారు.ఈ శాస్త్రం ప్రకారం కుక్కలకు,పశువులకు మంచినీరు తాగడానకి ప్రవేశం ఉన్నదికాని సాటి మనిషికి లేని విధంగా మనుధర్మం శాస్త్రం చేసిందన్నారు. ఇటువంటి మనుధర్మ శాస్త్రన్ని బాబా సాహెబ్ అంబేద్కర్ గారు 1927 డిసెంబర్ 25న మను ధర్మాన్ని దగ్ధం చేసి మనువాదుల నుండి మహజనులకు విముక్తి కలిగించాడన్నారు. రాజ్యాంగం ప్రకారం కేంద్రమంత్రులైనవారు రాజ్యాంగం మిద ప్రమాణం చేసి ప్రజలందరికి సమానంగా చూస్తమని బాసచేసిన మంత్రులే ముఢనమ్మకాలను పాటిస్తూ మనువాదాన్ని అచరిస్తున్నరన్నారు.విటిని నీలదియాల్సిన బహుజన నాయకులు సైతం వారికి వంతపాడుతూ మన కంట్లొ మనమే పొడుచుకొకుండా శత్రువుపై యుద్దంచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దళిత యువనాయకులు కొప్పురవి,దాసరి రజినికాంత్ ,గొల్ల మల్లయ్య, దార రాజు,గద్ద స్వామి,దాసరి కొటయ్య,గద్ద భూమవ్వ,పైడి లక్ష్మినర్సు, దార నాగరాజు,పెర్క కరుణాకర్ ,గద్దరాజు,సిద్ధం కనుకరాజు, దార నాని, దార పవన్ తదితరులు పాల్గొన్నారు..



# క్రిస్మస్ వేడుకలు కోహెడలో ఘనంగా నిర్వహణ

- మానవాళిని రక్షించడానికి యేసు క్రీస్తు మానవుడిగా జన్మించాడు.
- నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు పాస్టర్ మత్తయి

కోహెడ డిసెంబర్.25(ప్రజా జ్యోతి)

మానవాళి రక్షణ కోసం యేసు క్రీస్తు మానవునిగా ఈ లోకంలో జన్మించాడని పాస్టర్ మత్తయి అన్నారు. క్రిస్మస్ వేడుకలు బుధవారం కోహెడ మండల కేంద్రంలోని సీయోను ప్రార్థన మందిరంలో ఘనంగా జరిగాయి. చిన్నారుల నాట్యం, ఆత్మీయ గీతాలు, క్రిస్మస్ కేక్ కటింగ్ కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఎన్టీఆర్ కాలనీ నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్నవారు "లోక రక్షకుడు జన్మించాడని" నినాదాలు చేస్తూ క్రిస్మస్ సందేశాన్ని ప్రచారం చేశారు. అంబేద్కర్ విగ్రహం వద్ద క్రిస్మస్ కేక్‌ను కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. వేడుకల్లో ప్రసంగించిన పాస్టర్ మత్తయి, యేసు చూపించిన ప్రేమ, కరుణను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో అనుసరించాలని సూచించారు. "నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు" అనే యేసు బోధనను పాటించడం ద్వారా సహోదర భావం పెంపొందుతుందని, సామాజిక సమతా వాతావరణం ఏర్పడుతుందని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాస్టర్ ఇసాక్, అంబేద్కర్ సంఘం అధ్యక్షులు వేల్పుల జాన్, సంఘ సభ్యులు గౌతమ్, దయాకర్, వరుణ్, కృపాకర్, కర్ణాకర్, సామ్యూల్, స్టీవెన్, మున్నా, ప్రేమ్, మోజెస్, అరుణ్, ప్రణయ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. విశ్వాసులు, చిన్నారులు, సంఘ పెద్దలు క్రిస్మస్ వేడుకలను ఎంతో ఉత్సాహంగా జరుపుకున్నారు.



# బిజెపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మాజీ ప్రధాని వాజ్ పేయ్ జయంతి వేడుకలు

- బిజెపి మండల అధ్యక్షులు రాజాగారి రాజాగౌడ్

రాయపోల్ డిసెంబర్ 25 ప్రజా జ్యోతి

పార్టీలకతీతంగా భారతదేశ ప్రజల మనసు గెలిచిన మహానేత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పయి అని రాయపోల్ మండల బిజెపి అధ్యక్షులు రాజాగారి రాజాగౌడ్, జిల్లా అధికార ప్రతినిధి భాగన్నగారి రవీందర్ రెడ్డి అన్నారు. బుధవారం రాయపోల్ మండల కేంద్రం బిజెపి పార్టీ కార్యాలయంలో మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్ పయి శత జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాజ్‌పయి ప్రధాన మంత్రిగా కొనసాగుతున్నప్పుడే దేశాన్ని తన నాయకత్వంతో నవభారత నిర్మాణానికి బాటలు వేసిన నాయకుడు అన్నారు. భారతదేశ పదో ప్రధాన మంత్రిగా, బిజెపి కురువృద్ధుడుగా, పార్టీ తొలి అధ్యక్షుడిగా కీర్తి గడించిన మహానేత నేడు మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమన్నారు. వాజ్ పయి శత జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు. భారత దేశానికి వాజ్ పయి అందించిన సేవలను గుర్తించి దేశ అత్యున్నత పురస్కారమైన భారతరత్న అవార్డు ఇవ్వడం జరిగిందన్నారు. జీవితాంతం వివాదరహితుడిగా, నీతి నిజాయితీతో రాజకీయాల్లో కొనసాగిన నికార్సైన నాయకుడు వాజ్ పయి అన్నారు. నేటితరం రాజకీయ నాయకులు వాజ్ పయి ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో రాయపోల్ బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నీల స్వామి, ఓబీసీ మండల అధ్యక్షులు నామసాని స్వామి, ఉపాధ్యక్షులు గల్వ సంతోష్ రెడ్డి ఎస్సీ మోర్చా ఉపాధ్యక్షులు పుట్ట కరుణాకర్, సీనియర్ నాయకులు కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.




## రాయితీ పై మొక్కజొన్న విత్తనాలు

జగదేవపూర్,డిసెంబర్ 25(ప్రజాజ్యోతి)



జాతీయ ఆహార భద్రత మిషన్ - మొక్కజొన్న పథకంలో రాయితీ పై మండలంలోని రైతులకు బయో సీడ్ 9544 హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాలు అందుబాటులో ఉంచటం జరిగిందని మండల వ్యవసాయ అధికారి యు వసంతరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ మండలంలో పత్తి సాగు చేసిన కొంతమంది రైతులు పత్తిని తీసి వేసి మొక్కజొన్న పంటను విత్తడం జరుగుతుందని అన్నారు. జాతీయ ఆహార భద్రత మిషన్ - మొక్కజొన్న పథకంలో భాగంగా రైతులకు బయో సీడ్ 9544 హైబ్రిడ్ మొక్కజొన్న 5 కేజీల ప్యాకెట్ పూర్తి ధర రూ.1375 గాను, రూ. 500 సబ్సిడీ పోగా రూ. 875 చెల్లించి విత్తనాలు పొందవచ్చని తెలిపారు. దీనికి గాను రైతులు తమ పట్టాదారు పాసుబుక్కు జిరాక్స్ మరియు ఆధార్ కార్డ్ జిరాక్స్ తీసుకొని హనుమాన్ ట్రేడర్స్, జగదేవ్పూర్ నందు నాన్ సబ్సిడీ దబ్బులు రూ. 875 చెల్లించి రాయితీ హైబ్రిడ్ మొక్కజొన్న విత్తనాలు పొందగలరని తెలియజేశారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



ప్రజా జ్యోతి, దుబ్బాక

దుబ్బాక మున్సిపల్ ఒకటో వార్డ్ బీసీ కాలనీ చర్చ్ లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ వేడుకల్లో ప్రజా సేవకుడు నిమ్మయాదయ్య పాల్గొని ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ప్రార్థనలు చేసి క్యాలెండర్ ఆవిష్కరణ అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు క్రైస్తవ సోదర సోదరీమణులకు నిమ్మ యాదయ్య క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారుఒక ఊరు ఒక వార్డు బాగుండాలంటే గుడి బడి అనేది బాగుండాలంటూ చెప్తూ అందరిలో కలిసి ఉంటానని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో చర్చ్ ప్లాస్టర్ నారం ప్రభు ఎద్దు రాజు బెల్లె అశోక్ బెల్లె మల్లేశం పాల్గొన్నారు

## అటల్ బీహారి చిత్రం వేసిన రామకోటి రామరాజు

దేశం కోసం, ధర్మం కోసం జీవించిన మహావ్యక్తి వాజపేయ్






రాయపోల్ డిసెంబర్ 25 ప్రజా జ్యోతి

భారత మాజీ ప్రధాని భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్‌పేయి (100)వ జయంతి సందర్భంగా ఆ మహనీయుని చిత్రాన్ని సబ్బుబిళ్ళ మీద చిత్రంచి ఘన నివాళి అర్పించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణానికి చెందిన శ్రీరామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు, రామకోటి రామరాజు ఈ సందర్భంగా మాట్లాడుతూ దేశం కోసం, ధర్మం కోసం తప్ప తన కోసం అయన ఒక్క రోజు కూడ జీవించాలి అనుకోలేదన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి మన దేశంలో ఉన్నందుకు గర్వ పడుతునన్నాడు. ఈ రోజు ఆయన మన మధ్య లేకపోయినా భారతదేశం ఉన్నంత వరకు ప్రజల గుండెల్లో ఎప్పుడు ఉంటారన్నారు.

# సత్యశోధన కర్త విజయకుమార్ కు సన్మానం

**నాగర్ కర్నూల్. డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి)**

బాపు బాటలో సత్యశోధన అనే అంశంపై 1000 కిలోమీటర్ల పాదయాత్రను చేపట్టిన విశ్రాంత డిఇఓ విజయకుమార్ అక్టోబర్ 2 గాంధీ జయంతి రోజున జోగులాంబ దేవాలయంలో ప్రారంభించి ఈనాటి వరకు 85 రోజులు 936 కిలోమీటర్ల పాదయాత్రను పూర్తి చేసుకుని బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా విశ్రాంత ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో సన్మానం చేసారు.ఈ సందర్భంగా విజయకుమార్ మాట్లాడుతూ గాంధీ తన నిరాడంబర జీవితంలో అహింసా సిద్ధాంతాలతో ప్రపంచాన్ని తన వైపుకు మలుపుకున్నారని దేశ స్వాతంత్రోద్యమానికి నాయకత్వం వహించారని వారి ఉద్దేశాలు చేనేత వస్త్రధారణను ప్రోత్సహించుట,మద్యం మత్తుమందు వాడకాలను నివారించుట,స్వదేశీ వైద్యం ఆయుర్వేదమును అందించుట,సేంద్రీయ వ్యవసాయాన్ని అభివృద్ధి చేయుట,యోగ పౌష్టికాహారం సంపూర్ణ ఆరోగ్యం వైపు మరలిచ్చుట నైతిక ఆధ్యాత్మిక విలువలతో కూడిన వైవిధ్య కృషి సులుపుట,నైతిక ఆధ్యాత్మిక విలువలను విలువలతో కూడిన విద్యపై కృషి సలుపుట ప్రకృతి పర్యావరణం జీవవైవిద్యాన్ని కాపాడుట పని సంస్కృతిని పెంపొందించుట సత్యం




అహింస పునాదులుగా సమ సమాజ స్థాపనకు అడుగులు వేయుట అనే వాటి పై ప్రజల్లో తీసుకువెళ్లి యువతను ఆయా అంశాలు చేపట్టేటట్లు ప్రోత్సహించుటకై అకుంఠిత దీక్షతో ఎటువంటి లాభ పేక్ష లేకుండా కార్యక్రమాల్ని చేపట్టారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్,బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి, యుగంధర్ రెడ్డి,,వార్డెన్ చెన్నయ్య,పాండు, మదన్మోహన్,నరసయ్య,వీరేశలింగం,కళాధర్ శర్మ, బాస వెంకటేశ్వర్లు,హసన్,మురళి తదితరులు పాల్గొన్నారు.

# ఎంఎస్ఎంఈ పాలసీ స్టడీ కమిటీ మెంబర్ గా ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

**మక్తల్ నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి):**

ఎంఎస్ఎంఈ పాలసీ 2024 – స్టడీ కమిటీ సభ్యునిగా మక్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి ఎంపికయ్యారు. బీసీలు(వెనకబడిన వర్గాలు) సూక్ష్మ చిన్న మధ్య తరహా పరిశ్రమలు స్థాపించేందుకు కృషి చేయడంతో పాటు... బీసీలకు పారిశ్రామికవేత్తలుగా అవకాశాలు కల్పించి, వారిని అభివృద్ధి పథంలో నడిపించడంలో భాగంగా ఎమ్మెస్ఎంఈ పాలసీ 2024 స్టడీ కమిటీని రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసింది. ఇందులో మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితోపాటు ఇతర సభ్యులుగా రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, షాద్నగర్ ఎమ్మెల్యే శంకరయ్య, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ,రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ తో పాటు బీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జైపాల్ , బీసీ కోఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ నూతి శ్రీకాంత్ గౌడ్, ముదిరాజ్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ , రిటైర్డ్ ఐఏఎస్ లు చిరంజీవులు, ప్రభాకర్, దినకర బాబు ఇతర సభ్యులు చుక్కా కొండయ్య, అలోక్ కుమార్, మల్లయ్య బాబు లతో కలిపి మొత్తం 15 మందితో కమిటీని ఏర్పాటు చేశారు. ప్రధానంగా బీసీలు పరిశ్రమలను స్థాపించడంలో వెనుక బడటంతో... ఒక కమిటీ వేసి బీసీలు ఎక్కువ సంఖ్యలో చిన్న సూక్ష్మ మధ్య తరహా పరిశ్రమలు స్థాపించేలా వారికి ప్రభుత్వం నుంచి సహాయ సహకారాలు అందజేస్తూ తగిన సౌకర్యాలు కల్పించి వారిని



పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దటమే కమిటీ ఏర్పాటులో ముఖ్య ఉద్దేశమని, ఈ కమిటీ ఈ అంశాలు అన్నింటి పైనా అధ్యయనం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక సమర్పిస్తుందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి గారు తెలిపారు. బీసీలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చి దిద్దడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, అందులో భాగంగానే తన ను కమిటీలో సభ్యునిగా ప్రకటించిన సీఎం రేవంత్ తో పాటు మంత్రులకు ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ధన్యవాదాలు తెలిపారు.

# మద్దూర్ బస్ స్టాండ్‌లో అపరిశుభ్రంగా మరుగుదొడ్లు

**– పట్టించుకోని అధికారులు,ప్రజాప్రతినిధులు**

**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి డిసెంబర్25:**

నారాయణపేట జిల్లా మద్దూర్ బస్టాండ్ లో మరుగుదొడ్లు అపరిశుభ్రంగా ఉన్నాయి. బస్ స్టాండ్‌లు ప్రయాణికులకు ముఖ్యమైన కేంద్రాలు. అయితే, మద్దూర్ బస్ స్టాండ్‌లలో మరుగుదొడ్ల పరిస్థితులు చాలా దారుణంగా ఉన్నాయి. అపరిశుభ్రత, నీరు లేకపోవడం, దుర్వాసన వంటి సమస్యలు ఎదురవుతున్నాయి.అపరిశుభ్రమైన మరుగుదొడ్లు వల్ల అనేక రకాల వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉంది.ముఖ్యంగా, జ్వరం, వామితం, అతిసారం వంటి జీర్ణవ్యవస్థ సంబంధిత వ్యాధులు వ్యాపించే అవకాశం ఎక్కువ.ప్రజా రవాణా వ్యవస్థలో భాగంగా మరుగుదొడ్లు ప్రాథమిక సౌకర్యం.ఈ సౌకర్యం లేకపోవడం లేదా అపరిశుభ్రంగా ఉండటం ప్రజలకు అవమానకరంగా అనిపిస్తుంది.ముఖ్యంగా ఈ



మరుగుదొడ్లకు నీరు సౌకర్యం లేదు కాబట్టి నేను శుభ్రం చేయలేకపోతున్నానని అక్కడున్న వర్కర్ చెప్పున్నారు.కావున అధికారులు స్పందించి మద్దూర్ బస్టాండ్ లో ఉన్నటువంటి మరుగుదొడ్లను శుభ్రం చేయించి ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.

## నేడే క్యాంప క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్



**నాగర్ కర్నూల్, డిసెంబర్ 25(ప్రజా జ్యోతి)**

గత రెండు రోజులుగా జరుగుతున్న క్యాంప క్రికెట్ టోర్నమెంట్ చివరి దశకు చేరింది.గత రెండు రోజులుగా జరిగిన పోటీల్లో విజేతలతో నేడు సెకండ్ లీగ్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్,రెండు సెమి ఫైనల్స్ మ్యాచ్లు జరుగుతాయి.చివరగా ఫైనల్ మ్యాచ్ జరుగుతుందని మ్యాచ్ నిర్వాహకులు హౌదేకార్ నవీన్,పెద్ది సతీష్ లు తెలిపారు.నేడు చివరి మ్యాచ్ ఫైనల్ లో గెలిచిన జట్టుకి మొదటి బహుమతి 20వేల రూపాయలు,రెండవ విజేతకి 10 వేల రూపాయలు,మేన్ ఆఫ్ ది మ్యాచ్ సిరీస్ ఇవ్వడం జరుగుతుందని వారు తెలిపారు. నేటి కార్యక్రమానికి రిలయన్స్ క్యాంపస్ సేల్స్ మేనేజర్ పి.ఆర్. కె. రావు, ఏరియా సేల్స్ మేనేజర్ ప్రియదర్శిని,డి.ఎస్.పి బుర్రి శ్రీనివాస్ లు హాజరవుతారని నిర్వాహకులు తెలిపారు. నేటి కార్యక్రమంలో నిర్వాహకులు ఎండి ఖాజ,సురేష్, జెడి. నరేష్ కామెంటరీ సచిన్ మరియు క్రికెట్ అభిమానులు పాల్గొన్నారు.

## పాఠశాల వాహనాలకు నిప్పంటించిన గుర్తు తెలియని దుండగులు



**ప్రజా జ్యోతి, అక్బర్ పేట భూంపల్లి**

సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం లోని అక్బరుపేట భూంపల్లి మండలం వీరారెడ్డిపల్లి గ్రామానికి చెందిన గోల్కొండ మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ అగుళ్ల రవికి సంబంధించిన ఒక టాటా ఏసీతో పాటు కారుకి గుర్తు తెలియని దుండగులు మంగళవారం అర్ధరాత్రి నిప్పంటించడంతోవాహనాలు పూర్తిగా దగ్ధం కావడం జరిగిందన్నారు. అర్ధరాత్రిమంటలు ఎగసిపడడంతో వెంటనే మంటలు ఆర్పే ప్రయత్నం చేసిన ఫలితం లేకుండా పోయిందని గ్రామస్తులు వాపోయారు.

## అటల్ బిహారీ వాజ్ పేయి(100) వ జయంతి సందర్భంగా ఘన నివాళులు



**ప్రజా జ్యోతి, దుబ్బాక, డిసెంబర్. 25**

భారత దేశ మాజీ ప్రధాన మంత్రి భారత రత్న అటల్ బిహారీ వాజ్ పేయి (100) వ జయంతి సందర్భంగా దుబ్బాక పట్టణంలోని స్థానిక బస్టాండ్ వద్ద బిజెపి నాయకులు కలిసి ఘన నివాళులు అర్పించారు ఈ కార్యక్రమంలో దుబ్బాక పట్టణ అధ్యక్షుడు సుభాష్ రెడ్డి సిద్దిపేట జిల్లా కిసాన్ మోర్చా సత్తు తిరుమల్ రెడ్డి సీనియర్ నాయకులు గవ్వల రమేష్ గాజుల భాస్కర్ సుంకోజు ప్రవీణ్ కుమార్ దళిత మోర్చాపట్టణ ఉపాధ్యక్షుడు ఆస రాజు, యాదవ రెడ్డి , శ్రీశైలం శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్టమస్ వేడుకలు



**సిద్దిపేట,డిసెంబర్ 25(ప్రజాజ్యోతి):**

సిద్దిపేట బెజ్జంకి మండల కేంద్రంలోని ఏవంలికల్ చర్చి ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా క్రిస్మస్ వేడుకలలో స్వేరోస్ రాష్ట్ర బోర్డ సురేష్ కుమార్ కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ కేకు కట్ చేసి క్రిస్టమస్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వేరో సిద్దిపేటజిల్లా అధ్యక్షులు ఉప్పులేటి బాబు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొరివి తిరుపతి, పెద్దన్న, బొనగం లక్ష్మీనారాయణ, రూపేష్, అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు భువనగిరి రాజ్ కుమార్, చర్చి పాస్టర్లు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ డ్రైవర్ రామస్వామి అంత్యక్రియలు పూర్తి

**-నివాళులు అర్పించిన అడిష్నల్ ఎస్ పి రామేశ్వర్**



**నాగర్ కర్నూల్, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి)**

జిల్లా కేంద్రంలో మంగళవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించిన జిల్లా ఎస్పీ డ్రైవర్రామస్వామి అంత్యక్రియలు బుధవారం ఆయన స్వగ్రామంలో ప్రభుత్వ లాంఛనాలతో జరిగాయి.రామస్వామి అంత్యక్రియలకు జిల్లా అడిషనల్ ఎస్పీ సిహెచ్.రామేశ్వర్ హాజరై ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో నగర్ కర్నూల్ జిల్లాలోని సిఐలు,ఆర్ ఐ లు,ఎస్ఐ లతో పాటు నాగర్కర్నూల్ జిల్లా నుండి దాదాపుగా 300 మంది పోలీస్ సిబ్బంది పాల్గొని కన్నీటి వీడ్కోలు పలికారు.

## ప్రమాదకరంగా మ్యాన్ హెూల్

**-పట్టించుకోని మున్సిపల్ సిబ్బంది**



**నాగర్ కర్నూల్, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి)**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని సి ఎన్ ఆర్ పాఠశాల సమీపంలో ప్రధాన రహదారిపై మ్యాన్ హెూల్ పగిలిపోయి ప్రమాదకరంగా మారింది. రోడ్డుపై వెళ్లే వాహనదారులు,వాదచారులు ప్రమాదాలకు గురి అవుతున్నారు.మున్సిపల్ అధికారులు స్పందించి ప్రమాదకరంగా మారిన మ్యాన్ హెూల్ ను మరమ్మతులు చేపట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## ఘనంగా వాజ్ పేయి జయంతి వేడుకలు



**అడ్డాకుల డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి)**

మాజీ ప్రధానమంత్రి వాజ్ పేజ్ పెయి జయంతి వేడుకలను అడ్డాకుల మండలంలోని రాచాల గ్రామంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పిల్లి సూర్యనారాయణ, చరణ్ సింగ్, బొక్క సురేష్, చాకలి గోపి, తిరుపతయ్య, రాఘవ రెడ్డి, రాములు, హరికృష్ణ, కమ్మరి రవి, మోడల రంజిత్, రామ్ రెడ్డి, వాకిటి వెంకటేష, జిల్లెల్ల నాగిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి.

**- మొదటి విజేత అడ్డాకుల,రెండవ విజేత పెద్దమందడి**

**అడ్డాకుల, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి)**

క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని దేవరకద్ర మాజి ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. గత వారం రోజుల నుండి అడ్డాకుల మండల కేంద్రంలో నిర్వహిస్తున్న బీ.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దూర్ సత్యనారాయణ రెడ్డి స్మారక జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు బుధవారంతో ముగిశాయి. మొదటి విజేతగా అడ్డాకుల, రెండవ విజేతగా పెద్దమందడి జట్లు నిలిచాయి. ఈ సందర్భంగా ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలలో గెలుపు, ఓటములు సమానంగా తీసుకోవాలని, క్రీడాకారులకు సూచించారు. మొత్తం 44 జట్లు పాల్గొన్నాయని, మొదటి విజేతకు 30వేలు, రెండవ విజేతకు 20 వేల రూపాయలు, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ రాజేష్ (చిన్నగుంటపల్లి) బెస్ట్ బౌలర్ మహేందర్ (అడ్డాకుల)బెస్ట్ క్యాచర్ శ్రీకాంత్ రెడ్డి (అడ్డాకుల) బెస్ట్ బ్యాట్స్మెన్ రాజేష్ (చిన్నగుంటపల్లి) లకు ఫ్యాన్, కుక్కర్, మెడల్స్, కప్పులను మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి రాజశేఖర్ రెడ్డి, విజేతలకు అందజేశారు. అనంతరం అడ్డాకుల మోడల్ కేంద్రంలోని ఎం.బి చర్చిలో




నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దివంగత సత్యనారాయణ రెడ్డి కుమారుడు టిఆర్ఎస్ పార్టీ ఉద్యమ నాయకులు మద్దూరి చంద్రమోహన్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి సోదరుడు మద్దూరు వెంకటేశ్వర రెడ్డి, నాయకులు తోకల శ్రీనివాసరెడ్డి, జితేందర్ రెడ్డి, ఖాజా గోరి, విజయ కుమార్ రెడ్డి, నాగరాజు, పొన్నకల్ కృష్ణయ్య, మహేష్ యాదవ్, చక్రపాణి రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఈనెల 27 నుండి హజ్రత్ ఖాజా అబ్దుల్లా బిన్ సిద్దిఖ్ చీస్తి,యాబా దర్గా 52 వ ఉర్సు ఉత్సవాలు

**-28న సాయంత్రం గందోత్సవం**

**జడ్చర్ల డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి)**

జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని రైల్వే స్టేషన్ ప్రక్కన వెలిసిన హజ్రత్ ఖాజా అబ్దుల్లా బిన్ సిద్ధిఖీ చీస్తి మిర్జాయి యాబా దర్గా 52 వ ఉర్సు ఉత్సవాలు డిసెంబర్ 27 నుంచి ప్రారంభం కానున్నాయని దర్గా సజ్జదా ముతవలి పీఠాధిపతి కిజర్ బిన్ హుస్సేన్ ఒక ప్రకటనలో తెలిపారు,ఈ నెల 27 న గుసులే షరిఫ్ 28 న గంధోత్సవం (సందల్) సాయంత్రం 6:00 గంటలకు రైల్వే స్టేషన్ నుంచి ప్రారంభమై గంజ్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ నుండి కరెంట్ ఆఫీస్ రోడ్డు మీదుగా మదిన తులాం రోడ్డు నుంచి పేద్ద ఎత్తున దర్గా వద్దకు చేరుకుంటుందని పేర్కొన్నారు,గంధం సమర్పించిన అనంతరం అన్నదానం ఉంటుందని దర్గా పీఠాధిపతి కిజర్ బిన్ హుస్సేన్ పేర్కొన్నారు,29 న దీపారాధన 30న ఖత్మే ఖూరన్ కార్యక్రమలు జరుగుతాయి అని పేర్కొన్నారు,ఈ ఉర్సు ఉత్సవాలకు జడ్చర్ల నియోజకవర్గం నుండే కాకుండా హైదరాబాద్, తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర నుంచి భక్తులు పేద్ద ఎత్తున తరలి రావాలని కోరారు, దర్గాలో తమ మొక్కులు చెల్లిస్తారు అని అన్నారు, దర్గాలో



ఆవరణలో భక్తుల కోసం అన్ని సౌకర్యాలు కల్పించి ఏర్పాట్లు చేస్తున్నట్లు దర్గా పీఠాధిపతి కిజర్ బిన్ హుస్సేన్ వెల్లడించారు,

## ఘనంగా మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారి వాజపేయి శత జయంతి కార్యక్రమం




**(ప్రజా జ్యోతి) డిసెంబర్ 25**

భారతీయ జనతా పార్టీ క్రిష్ణ మండల శాఖ ఆధ్వర్యంలో హిందూపూర్ గాంధీ చౌక్ లొ మాజీ ప్రధాని శ్రీ అటల్ బిహారి వాజపేయి చిత్ర పటానికి పూజ నిర్వహించి పూల మాల సమర్పించిజన్మదిన శు భాకాంక్షలు తెలియజేసి మాట్లాడిన జాతీయ కౌన్సిల్ సభ్యులు అమర్ కుమార్ దీక్షిత్, జిల్లా ఉపాధ్యక్షులు సోంశేఖర్ గౌడ్ గారు ఈ జీవితం దేహం కోసం కాదు, దేశం కోసమని తన జీవితాన్ని దేశానికి అంకితం చేసి, అజాత శత్రువుగా, ఒక కవిగా, రాజానీతిజ్ఞుడిగా,కర్మ యోగిగా భారతీయ జనతా పార్టీ లొ ఒక మహెూన్నత వ్యక్తిత్వం తో ఎన్ని అవమానాలు ఎదుర్కొన్న ఏనాడూ క్రుంగి పోకుండా ఆ రోజు క్రుంగి పోకుండా రెండే %ఎజూ% స్థానాలకు పరిమితం అయినా కూడా పార్లమెంట్ లొ అంధకారం అస్తమిస్తుంది, సూర్యుడు ఉదయిస్తాడు, కమలం వికసిస్తుంది అని చెప్పి ఈ నాటి కలలని పార్టీ పరిస్థితి ని చెప్పిన గొప్ప నాయకుడు అటల్ బిహారివాజపేయి అని వారి బాటలోనే ప్రస్తుత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ, గారు దేశ శ్రేయస్సు తన సర్వస్వము అని దేశ ప్రజలే తన కుటుంబ%శీ% అని భావించి ప్రపంచంలో నే బీజేపీ ని అతి పెద్ద పార్టీ గా చేసారని వారి బాటలోని ప్రతి నాయకులు, కార్యకర్తలు, నడుచుకోవాలి అనే వారి ఆదర్శాలను అదుపుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు మజ్జిగ సురేష్, మండల అధ్యక్షు, ప్రధాన కార్యదర్శులు, జి శ్రీనివాసు, నల్లే నరసప్ప, దండు, మాజీ అధ్యక్షులు జగ్గిలి ఉసేనప్ప రాఘవేంద్ర ,నారాయణ బట్టు మాజీ ఎంపిటిసి పొంగల్ వెంకటేష్ డీకే కిష్టప్ప, బి శంకరప్ప, బ్రహ్మనోల సురేష్ శక్తి సింగ్, స్థానిక నాయకులు మల్లారెడ్డి గౌడ్, మల్లేష్, జనార్దన్ సింగ్, ప్యాట్ల సిద్ధప్ప సచిన్ బట్టి బాలప్ప బూతు అధ్యక్షులు చైర్మన్ హనుమేష్, గుండెల మహేష్, బీరప్ప రాజు చల్వది హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారి వాజ్ పేయ్ శతజయంతి వేడుకలు

**-అనాధాశ్రమాలు ఆస్పత్రులలో పండ్లు పంపిణీ చేసిన బిజెపి శ్రేణులు**

**జడ్చర్ల డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి)**




గొప్ప రాజనీతిజ్ఞుడు దార్శనికుడు రచయిత కవి భారతదేశ మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారి వాజ్ పేయి శత జయంతి సందర్భంగా జడ్చర్ల మిడ్జిల్ బిజెపి శ్రేణులు జయంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ముందుగా జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని హౌసింగ్ బోర్డ్ ఖాళీగా ఉన్న అనాధాశ్రమంలో వాజ్పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం ఆశ్రమంలో వృద్ధులకు అనాధలకు బ్రెడ్లు పండ్లు పంపిణీ చేశారు మిడ్జిల్ మండల కేంద్రంలో బిజెపి పార్టీ కార్యాలయంలో వాజ్పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం మండలంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో పండ్లు పంపిణీ చేశారు ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు పల్లె తిరుపతి బిజెపి జడ్చర్ల పట్టణ అధ్యక్షుడు సామల నాగరాజు మాట్లాడుతూ భారత ప్రధానిగా వాజ్పేయి దేశ ప్రజలకు సుపరిపాలన అందించారని దూర దృష్టితో ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారన్నారు దేశ అభివృద్ధిలో ఆయన వేసిన మార్గంలోని నేటి తరం ముందుకు వెళుతుండడం హర్షదాయకమని భారతదేశాన్ని ప్రపంచంలోనే ప్రత్యేక గుర్తింపు తెచ్చిన వ్యక్తి వాజ్పేయి అని కొనియాడారు ఈ కార్యక్రమంలో సామల నాగరాజ్ రమేష్ జి సామల నర్సింలు శ్రీనివాస్ గౌడ్ బోయ బాలకృష్ణ జిల్లా ఎస్సీ మోర్చ అధ్యక్షుడు కొంగలి శ్రీకాంత్ గిరిజన మోర్చా ఉపాధ్యక్షుడు నరేష్ నాయక్ బిజెపి నాయకులు చంద్రశేఖర్ వడ్డే శేఖర్ శ్రీకాంత్ నవీన్ వెంకటేష్ సతీష్ సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# బీసీ జాగృతి సేన క్యాలెండర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే ఎర్రశేఖర్

**జడ్చర్ల డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి)**



బీసీ జాగృతి సేన 2025 వ సంవత్సరం క్యాలెండర్ ను జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే యం చంద్రశేఖర్ (ఎర్ర శేఖర్ ) జడ్చర్ల పట్టణంలో జాగృతి సేన సభ్యులతో కలిసి ఆవిష్కరించిన అనంతరం మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్,మాట్లాడుతూ బీసీలకు సాధన కోసం పనిచేస్తున్న బీసీ జాగృతి సేన మండల్ కమిటీ సభ్యులను అభినందించారు. ఇదే స్పూర్తితో వచ్చే ఎన్నికల నాటికి జడ్చర్ల నియోజకవర్గం వ్యాప్తంగా బీసీ వాదాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని సూచించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో రిజర్వేషన్ స్థానాలతో పాటు జనరల్ స్థానాలను సైతం బీసీలు చేసుకోవాలని బీసీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో బిసి జాగృతి సేన మండలఅధ్యక్షులు బొల్లెమోని నిరంజన్ మండల ప్రధాన కార్యదర్శి గౌడుగు నరసింహులు, జిల్లా నాయకులు గోపాల్ నియోజకవర్గం ప్రధాన కార్యదర్శి లింగంపేట్ శేఖర్, మాచారం శ్రీనివాస్, అక్షర మురళి, పరుష వేది నియోజవర్గం కార్యదర్శి రామస్వామి, మండల కార్యదర్శి సురభి రఘు,మండల ప్రచార కార్యదర్శి రాములు,చాపల శ్రీనివాస్, భీమ్ రాజ్, నాగేష్, నరేందర్,చెన్నయ్య, లింగం. నీళ్ల కృష్ణతదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ కల్వరి టెంపుల్ కు పోటెత్తిన భక్తులు




**శేరిలింగంపల్లి, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి):**

శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని మియాపూర్ డివిజన్ పరిధిలో ఈ కల్వరి టెంపుల్ నిర్మించబడింది.ప్రతి ఏటా డిసెంబర్ 25న క్రిస్మస్ పండుగ అంగరంగ వైభవంగా నిర్వహిస్తారు. కల్వరి టెంపుల్ ను విద్యుత్ దీపాలతో కళ్ళు జి గుళ్ళు మని కాంతితో కల్వరి టెంపుల్ ని ముస్తాబు చేస్తారు. 1995లో, దేవుడు భారతదేశంలోని హైదరాబాద్‌లోని సతీష్ కుమార్ అనే యువ నాయకుడితో మాట్లాడటం ప్రారంభించాడు,అతనికి చాలా పెద్ద చర్చి ఉంటుందని చెప్పాడు, కానీ తరువాతి 10 సంవత్సరాల వరకు ఏదీ కార్యరూపం దాల్చలేదు.2005లో, అతను 25 మంది సభ్యులతో ప్రారంభించి కల్వరి దేవాలయాన్ని నాటాడు.ఇప్పుడు, 2015లో, అతను 130,000 కంటే ఎక్కువ మంది సభ్యులను కలిగి ఉన్నాడు, గత మూడేళ్లలోనే 60,000 మందిని జోడించారు.బహుశా మరింత విశేషమేమిటంటే, ఈ సమాజాన్ని కలిగి ఉన్న భారీ భవనం - 18,000 మంది కూర్చునే విధంగా, అదనపు ఓవర్‌ఫ్లో సౌకర్యాలతో - కేవలం 52 రోజులలో నిర్మించబడింది, దారిలో ప్రభుత్వ వ్యతిరేకత ఉన్నప్పటికీ.భవనం కూడా కేంద్రీయంగా ఎయిర్ కండిషన్ చేయబడింది,ఇది భారతదేశంలో విపరీతమైన స్థలము, అందమైన తోటలతో సహా భవనం చుట్టూ ఉన్న ప్రతిదీ 52 రోజుల వ్యవధిలో పూర్తయింది. ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ కుమార్ మాట్లాడుతూ.... కల్వరి టెంపుల్ కు వచ్చే భక్తులకు అన్ని విధాన ఏర్పాటు చేశామని భక్తులకు ఏ ఇబ్బంది లేకుండా చూస్తామని ఆయన అన్నారు. ఈ కల్వరి టెంపుల్ కు ఒక తెలంగాణనే కాక పక్కన ఉన్న కర్ణాటక మహారాష్ట్ర, తమిళనాడు, గుజరాత్, వివిధ రాష్ట్రాల నుండే కాక దేశ విదేశాల నుండి ఈ కల్వరి టెంపుల్ దర్శించుకోవడానికి లక్షల్లో భక్తులు వస్తారని డాక్టర్ సతీష్ కుమార్ తెలిపారు.



# క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ మల్లు రవి



**నాగర్ కర్నూల్, డిసెంబర్ 25(ప్రజా జ్యోతి)**

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్.మల్లురవి పార్లమెంట్ నియోజకవర్గ క్రిస్మస్ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఏసు ప్రభువు బోధనలు శాంతి,ప్రేమ,సౌభ్రాతృత్వం,సహనం, ఎప్పటికీ అనుసరణీయమని,క్రిస్టియన్ సోదరులు సంతోషంతో ఆనందుత్సాహాలతో క్రిస్మస్ పండుగ జరుపుకోవాలని,క్రీస్తు అనుసరించిన మార్గాన్ని అనుసరించి సమాజ అభివృద్ధికై అందరు పాటుపడాలని,క్రీస్తు బోధనలు ఆచరణీయమని కరుణ, ప్రేమ, క్షమ, సహనం,త్యాగం ఇవన్నీ తన జీవితం ద్వారా మనవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలని,మానవళి సత్యమార్గం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు నిర్దేశం చేశార న్నారు.

# రేషన్ బియ్యం తరలిస్తున్న ఆటో పట్టివేత

**-బియ్యం అమ్మిన వారి రేషన్ కార్డులు తొలగించాలి..**

**అడ్డాకుల, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి)**



అడ్డాకుల మండలంలోని కన్మనూరు గ్రామం నుండి రేషన్ బియ్యాన్ని ఆటోలో తరలిస్తుండగా గ్రామస్తులు పట్టుకుని పోలీసులకు అప్పగించారు. దీనికి సంబంధించిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. అమరచింత గ్రామానికి చెందిన వెంకటేష్ నంబర్ ప్లేట్ లేని తన సొంత ఆటోలో కన్మనూర్ గ్రామంలో రేషన్ బియ్యాన్ని సేకరించి అమర చింతకు తరలిస్తుండగా కొంతమంది గ్రామస్తులు ఆటోను పట్టుకుని పోలీసులకు అప్పగించినట్లు గ్రామస్తులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పేద ప్రజలకు రూపాయి తీసుకోకుండా ఉచితంగా అందిస్తున్న రేషన్ బియ్యాన్ని పది రూపాయలకు కిలో చొప్పున దళారులకు విక్రయిస్తున్న వారి రేషన్ కార్డులను రద్దు చేయాలని గ్రామస్తులు కోరారు.

# ఫిల్టర్ వాటర్ ఆటో కింద పడి బాలుడి మృతి



**జడ్చర్ల డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి)**

గ్రామంలో ఫిల్టర్ వాటర్ పోయడానికి వచ్చిన ఆటో ప్రమాదవశాత్తు బాలుడి పైనుండి పోవడంతో బాలుడు మృతి చెందిన ఘటన నియోజకవర్గంలోని మిడ్జిల్ మండల బోయిన్పల్లి గ్రామంలో చోటుచేసుకుంది మండల కేంద్రానికి చెందిన ఫిల్టర్ వాటర్ కు చెందిన ఎలక్ట్రిక్ ఆటో బోయిన్పల్లి గ్రామంలో ఫిల్టర్ వాటర్ పోయడానికి వెళ్లిన క్రమంలో ఓ ఇంటి వద్ద ఫిల్టర్ వాటర్ పోసి ఆటో రివర్స్లో వెనక్కి వెళ్తున్న క్రమంలో అదే సమయంలో ఆటో వెనకాలే ఉన్న రెహాన్ 3 అనే బాలుడు ఉన్నాడు ఏది గమనించని ఆటో డ్రైవర్ వెనక్కి వెళ్లడంతో ఆటో బాలుడి పైనుండి వెళ్లడంతో బాలుడు అక్కడికక్కడే మృతి చెందాడు దీంతో గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి అప్పటి వరకు తమ కనుల ముందే ఇంటిముందులే ఆడుకుంటూ ఉన్న తమ కుమారుడు ఒక్కసారిగా మృతి చెందడాన్ని జర్నించుకోలేని బాలుడి తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు బోరున విలపించారు.

# క్రిస్మస్ వేడుకల్లో మాదాపూర్ డివిజన్ ప్రెసిడెంటు నగేష్ నాయక్



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి):**
లోకరక్షకుడు యేసు క్రీస్తు జన్మదినము సందర్భంగా ఆయన విశ్వాసులు ఘనంగా జరుపుకునే క్రిస్మస్ వేడుకలను మాదాపూర్ డివిజన్ ఇజ్జత్ నగర్ వీకర్ సెక్షన్ కాలనీ వాసులు కోటయ్య,వెంకటేష్ బృందం నిర్వహించిన క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ నగేష్ నాయక్.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్,ఎంబీసీ ఛైర్మన్ జేరిపేట్ జైపాల్ లు హాజరయ్యి వారికి క్రిస్మస్ పర్వ దినశుభాకాంక్షలుతెలిపారు.యేసు క్రీస్తు చూపిన మార్గం ప్రేమ,దయ,కరుణ సాటి మనిషి పట్ల కలిగి ఉండాలని ఈ సంధర్భంగా వారుతెలిపారు. మాదాపూర్ డివిజన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నగేష్ నాయక్ మాట్లాడుతూ యేసుక్రీస్తు తను చూపిన ప్రేమ, కరుణ ద్వారా దేశమంతా విస్తరించిన దయామయుడు అని ఆయన చూపిన మార్గం అందరూ అనుసరించాలని,కరుణామయుడు యేసు క్రీస్తు జన్మదినం ను క్రిస్మస్ పర్వదినము గా జరుపుకుంటున్న ఇజ్జత్ నగర్ వీకర్ సెక్షన్ కాలనీ క్రిస్టియన్ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం పాస్టర్ లు ఈ కార్యక్రమానికి విచ్చేసిన ప్రత్యేక అతిథులు గా వచ్చిన వారికి ప్రత్యేక ప్రార్థనలు చేసి ప్రభు ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్,లింగబాబు,నాగేష్,గణేష్ యాదవ్,బ్రహ్మయ్య,సీత,కేశవ్, కృష్ణనాయక్ లు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి):**
ఏసు ప్రభువు ఆశీస్సులు రాష్ట్ర, నియోజకవర్గం మరియు డివిజన్ ప్రజలపై ఉండాలని శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ఆకాక్షించారు.శేరిలింగంపల్లి డివిజన్ లోగల ఆదర్శ్ నగర్ సీఎస్ఐ వెస్లీ చర్చ్ పలు చర్చిలను తదితర పాస్టర్ల ఆహ్వానం మేరకు ముఖ్య అతిథులుగా హాజరైన కార్పొరేటర్.ఈ సందర్భంగా దైవజనులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.కార్పొరేటర్ చే క్రిస్మస్ స్పెషల్ కేక్ కట్ చేయించి క్రిస్మస్,న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ..ప్రేమ,సహనం,త్యాగం, దాతృత్వమనే సుగుణాల ఆచరణ ద్వారా మానవాళిని సన్మార్గం వైపు నడిపించిన ఏసుక్రీస్తు జీవనం అందరికీ ఆదర్శనీయమని అన్నారు. ప్రతిఒక్కరూ ప్రేమతో మెలగాలని పిలుపునిచ్చారు.పండగ వేళ శేరిలింగంపల్లి డివిజన్ లో ఉన్న చర్చిలు యేసు నామస్మరణతో మార్మోగుతున్నాయని అన్నారు.ఈ కార్యక్రమంలో పవన్ కుమార్,తదితర చర్చ్ పాస్టర్లు, నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.

# గుంతల నుండి హయత్ నగర్ బస్ స్టేషన్ కు మోక్షం ఎప్పుడో?

**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 25( ప్రజా జ్యోతి )**
లక్షలాదిమంది ప్రయాణికులను నిత్యం వారి గమ్యస్థానాలకు చేర్చుతూ ప్రయాణికుల మనసులో చెరగని ముద్ర వేసుకొని ప్రయాణికుల ఆదరాభిమానాలు చూరగొన్న ఆర్టీసీ సంస్థ కొందరు అధికారుల నిర్లక్ష్యంతో ఆర్టీసీ సంస్థ ప్రతిష్ట మసకబారుతుందని ప్రయాణికులు ఆరోపిస్తున్నారు.విజయవాడ జాతీయ రహదారికి ఆనుకొని హయత్ నగర్ లో ఉన్న హయత్ నగర్ ఆర్.టి.సి బస్ స్టేషన్ దుస్థితి ఇది.నిత్యం ఈ బస్ స్టేషన్ మీదుగా ఆర్టీసీ జిల్లా సర్వీసులు,సిటీ బస్సులు రాకపోకలు కొనసాగిస్తుంటాయి.చాలా రోజుల నుండి బస్ స్టేషన్ ప్రాంగణంలో పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి చిన్న వర్షానికి ఈ గుంతల్లో నీరు చేరి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఉదయం వేళల్లో అబ్దుల్లాపూర్మెట్ వైపు కాలేజీలకు స్కూళ్లకు వెళ్లే విద్యార్థులు బస్సులో ప్రయాణికులు నిండిపోవడంతో కొందరు విద్యార్థులు ఫుట్ బోర్డుపై ప్రయాణం చేస్తున్నారు. ఈ క్రమంలో బస్ స్టేషన్ ప్రాంగణంలో గల గుంతల పై నుండి బస్సు వెళ్లే క్రమంలో బస్సు కుదుపులకు ఫుట్ బోర్డ్ పై ప్రయాణించే విద్యార్థులకు ఏదైనా అనుకోని ప్రమాదం చోటు చేసుకుంటే బాధ్యులు ఎవరని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. హయత్ నగర్ బస్ స్టేషన్ నుండి బయటకి వెళ్లే బస్సులు ఈ గుంతల మీదుగా వెలుతుండడంతో బస్సులో ప్రయాణించే ప్రయాణికులు బస్సు కుదుపులకు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మంగళవారం సాయంత్రం కురిసిన తేలికపాటి వర్షానికి బస్ స్టేషన్ ప్రాంగణం మొత్తం చిన్నపాటి చెరువును తలపించేలా మారిపోయింది. బస్ స్టేషన్ ప్రాంగణంలో గుంతలు ఏర్పడి తాము ఇబ్బందులు పడుతుంటే ఆర్టీసీ అధికారులు స్పందించరా? సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోరా?మా ఇబ్బందులు అధికారుల కంటికి కనిపించడం లేదా అంటూ ప్రయాణికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గుంతలను పూడ్చి వేసి సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.



# మాదాపూర్ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న జగదీశ్వర్ గౌడ్

**డిసెంబర్ 25( ప్రజా జ్యోతి )**
విశ్వాసం,పశ్చాత్తాపం,దేవుని ఆజ్ఞలను పాటించడం,పరిశుద్ధాత్మను స్వీకరించడం మరియు చివరి వరకు ఓర్పుతో కూడిన జీవితాన్ని గడపడమే యేసు ప్రభువు యొక్క గొప్ప మార్గం రాష్ట్ర ప్రజలకు/శేరిలింగంపల్లి నియోజకవర్గం కుటుంబ సభ్యులకు/క్రైస్తవ సోదరసోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి.జగదీశ్వర్ గౌడ్.శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు,మాదాపూర్ డివిజన్ పరిధిలోని ఖానామెట్ వీకర్ సెక్షన్ నందు ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో ఎంబీసీ చైర్మన్.జెరిపేటి జైపాల కలిసి కేక్ కట్ చేసి ప్రత్యేక ప్రార్థనలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఏసుక్రీస్తు నేర్పిన మార్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం సర్వమత హితంగా పరిపాలన చేస్తుంది.అన్ని మతాల ప్రజల అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం స్థిర సంకల్పంతో కట్టుబడి పని చేస్తుంది.కాంగ్రెస్ పాలనలో క్రిస్టియన్ మైనార్టీలకు పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్న ముఖ్యమంత్రి శ్రీ.ఏ.రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని గుర్తుచేశారు. ప్రేమ,సహనం,త్యాగం,దాతృత్వమనే సుగుణాల ఆచరణ ద్వారా మానవాళిని సన్మార్గం వైపు నడిపించిన ఏసుక్రీస్తు జీవనం అందరికీ ఆదర్శనీయమని,క్రీస్తు బోధనలు,కార్యాచరణ ప్రపంచ మానవాళిని ఎంతగానో ప్రభావితం చేశాయని స్మరిస్తూ ప్రజానీకానికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకులు సయ్యద్ గౌస్,మహిపాల్ యాదవ్,కృష్ణ గౌడ్,గంగల గణేష్ యాదవ్,మన్నెపల్లి సాంబశివ రావు,డివిజన్ అధ్యక్షులు నగేష్ నాయక్,భ్రమయ్య యాదవ్,కృష్ణ నాయక్,కేశవులు,రమేష్ నాయక్,కృష్ణ ముదిరాజ్,సుధాకర్ ముదిరాజ్,కోటేష్ తదితరులు పాల్గొన్నారు.



# సీఎం రేవంత్ రెడ్డి కి ఘన స్వాగతం పలికిన నీలం మధు..

**-పి సీసీ,మంత్రులకు పుష్పగుచ్చం అందజేత**

**పటాన్ చెరు/ప్రజాజ్యోతి(డిసెంబర్25)**
మెదక్ పార్లమెంట్ పరిధిలోని ఏడుపాయల దుర్గా భవాని ఆలయంతో పాటు క్రిస్టమస్ సందర్భంగా మెదక్ చర్చి లో జరిగిన శతాబ్ది వేడుకల్లో పాల్గొనడానికి విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ కంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్ ఘన స్వాగతం పలికారు. బేగంపేట నుంచి హెలికాప్టర్ ద్వారా ఏడుపాయల చేరుకున్న సీఎం రేవంత్ రెడ్డి తో పాటు పీసీసీ,మంత్రులకు హెలిప్యాడ్ వద్ద పుష్పగుచ్చం అందించి గ్రాండ్ వెల్కమ్ చెప్పారు. అనంతరం ముఖ్యమంత్రి తో పాటు పీసీసీ మహేష్ గౌడ్,మంత్రులు దామోదర రాజనరసింహ,కొండా సురేఖ,పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ఏడుపాయల వనదుర్గ అమ్మ వారికి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకుని ఆలయ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం వారితో కలిసి మెదక్ చర్చికి బయలుదేరి వెళ్లి చర్చి వంద సంవత్సరాల వేడుకతో పాటు క్రిస్టమస్ సంబరాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు..





# యేసు క్రీస్తు లోక రక్షకుడు





- ప్రపంచానికి శాంతిని,ప్రేమను అందించిన దేవుడు ఏసుక్రీస్తు
- క్రీస్తు బోధించిన మార్గంలో నడిచి సమాజ ఉన్నతికి పాటుపడాలి
- పాస్టర్(ఎవాంజీలిస్ట్) బి. అంజయ్య

చేవెళ్ల డిసెంబర్ 25(ప్రజా జ్యోతి):

యేసు క్రీస్తు లోక రక్షకుడని పాస్టర్(ఎవాంజీలిస్ట్) బి. అంజయ్య సందేశం ఇచ్చారు. యేసు క్రీస్తు జన్మదినం సందర్భంగా చేవెళ్ల మండల పరిధిలోని దామరగిద్ద గ్రామంలో నూతన అపోస్తులిక సంఘం పాస్టర్ బి. అంజయ్య ఆధ్వర్యంలో క్రిస్మస్ పర్వదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన అపోస్తులిక సంఘం పాస్టర్(ఎవాంజీలిస్టు) బి. అంజయ్య భక్తులను ఉద్దేశించి సందేశమిస్తూ...సర్వమానవాళి ఏసు చూపిన శాంతి మార్గంలో నడవాలన్నారు. క్రీస్తు జీవితం మానవాళికి ఇచ్చిన మహోన్నత సందేశమని ఇచ్చారు.సేవా గుణం ప్రతి ఒక్కరూ కలిగి ఉన్నప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రపంచానికి శాంతిని, ప్రేమను అందించిన దేవుడు ఏసుక్రీస్తు అని కొనియాడారు. క్రిస్మస్ పండుగ ప్రతీ ఒక్కరిలో సోదర భావాన్ని పెంపొందింపజేయాలని అన్నారు. క్రీస్తు బోధించిన మార్గంలో నడిచి సమాజ ఉన్నతికి పాటుపడాలన్నారు. త్యాగం, మానవత్వం కలబోతే యేసుక్రీస్తు అని, ఏసు ఆశీస్సులతో అంతా సుఖశాంతులతో ఉండాలన్నారు. అంతకు ముందు క్రైస్తవ భక్తులు క్రీస్తును స్తుతిస్తూ గీతాలు ఆలపించారు. కేక్ కట్‌చేసి ఒకరినొకరు శుభాకాంక్షలు తెలిపారు. పశువుల పాకలో బాల ఏసు జన్మించిన వృత్తాన్ని చిన్నారులు నాటకం రూపంలో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో క్రీస్తులు సిమోన్, నర్సింలు, డెకన్స్ సామెల్, పవన్ , క్రైస్తవ సోదర,సోదరిమనులు పాల్గొన్నారు.

# చేవెళ్ల మండల్ బజరంగ్ దళ్ నూతన కమిటీ ఎన్నిక

- బజరంగ్ దళ్ నూతన సంయోజక్ గా అనిల్ కుమార్ ఎన్నిక

చేవెళ్ల డిసెంబర్ 25(ప్రజా జ్యోతి):



విశ్వహిందూ పరిషత్ అనంతగిరి జిల్లా ప్రాత శిక్షణ వర్గ కార్యక్రమాన్ని చేవెళ్లలో ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాలమూరు విభాగ్ సంయోజక్ గూడెం రమేష్ పాల్గొని మాట్లాడుతూ.. బజరంగ్ దళ్ దేశం కోసం నిరంతరం పాటుపడుతున్న ఎక్కువ మంది యువకులను కలిగి దేశంలోనే అత్యధికంగా యువత కలిగిన సంస్థ బజరంగ్ దళ్. రానున్న రోజుల్లో యువతను సన్మార్గంలో నడిపిస్తూ దేశం కోసం ధర్మం కోసం సంస్కృతీ సంప్రదాయాల కోసం నిరంతరం పోరాడుతుందని వివరించారు. ఈ సమావేశంలో చేవెళ్ల బజరంగ్ దళ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. చేవెళ్ల మండల బజరంగ్ దళ్ సంయోజక్ గా అనిల్ కుమార్ ముదిరాజ్, సహ్ సంయోజక్ గణేష్, అనిల్ యాదవ్ గో రక్ష సంయోజక్ మల్లేష్, ధర్మ ప్రసార్ రాఘవేంద్ర చారి. విద్యార్థి సంయోజక్ విశ్వేశ్వర్ ను నియమించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ధర్మ ప్రసార్ చిలుకూరి శ్రీనివాస్, వి ఎస్ పి ప్రాంత ఉపాధ్యక్షుడు జగదీశ్వర్, అధికార ప్రతినిధి రావినూతల శశిధర్, బిక్షమయ్య, ప్రశాంత్, శ్రీలత, బజరంగ్దళ్ కార్యకర్త ధనుష్ రెడ్డి, సందీప్, నవీన్ వెంకటేష్, శివకుమార్ విహెచ్పి బజరంగ్దళ్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్లలో ఘనంగా వాజ్ పెయి శత జయంతి వేడుకలు

- వాజ్ పెయి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన బిజెపి నాయకులు
- శత జయంతి సందర్భంగా రాష్ట్ర కార్యాలయంలో రక్తదానం చేసిన చేవెళ్ల బిజెపి నాయకులు

చేవెళ్ల డిసెంబర్ 25(ప్రజా జ్యోతి):



చేవెళ్ల మండల కేంద్రంలో భారత రత్న దేశ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి వేడుకలను బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ... భారతదేశానికి శాంతి మంత్రం జపించడమే కాదు యుద్ధ తంత్రం తెలుసాని నిరూపించిన నాయకుడు వాజ్పేయి అని అన్నారు.దేశం కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివి గుర్తు చేశారు. అనంతరం బిజెపి రాష్ట్ర కార్యాలయంలో అటల్ బిహారీ వాజ్పేయి శత జయంతి సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరానికి చేవెళ్ల బిజెపి నాయకులు పాల్గొని రక్తదానం చేశారు. రక్తదానం చేసిన యువకులను రాష్ట్ర అధ్యక్షులు కిషన్ రెడ్డి బీజేవైఎం అధ్యక్షులు మహేందర్ అభినందించారు. వాజ్పేయి సేవలు గొప్పవని దేశాన్ని ముందుకు తీసుకెళ్లడానికి ఎంతో దోదపడ్డాయి అన్నారు. తన చివరి శ్వాస వరకు దేశ ఆకాంక్షను కోరుకున్న దేశభక్తుడు మన దేశంలో పుట్టడం అదృష్టం అని వారు తెలిపారు. నిబద్ధత కలిగిన నేతగా ఎంతోమందికి ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి చేవెళ్ల మండల ప్రధాన కార్యదర్శి అనంత్ రెడ్డి, బిజెపి యువ నాయకుడు మల్గారి వైభవ్ రెడ్డి, ఆదెట్ల శ్రీనివాస్, శర్వలింగం, ప్రవీణ్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, అభిలాష్, శ్రీనివాస్, త్రినేత్ర, భార్గవ్, జయసింహా, దామోదర్, శ్రీతమ్,వెంకటేష్, పిసరీ శ్రీకాంత్ రెడ్డి, చేగురి ప్రవీణ్ రెడ్డి, పగ వెంకటేష్, చంద్రశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# నల్లగొండ లయన్స్ క్లబ్ సహకారంతో స్వెటర్స్ పంపిణీ



అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 25( ప్రజా జ్యోతి )

గ్రేటర్ నల్లగొండ లయన్స్ క్లబ్ వారి సహకారంతో పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలో విధులు నిర్వర్తిస్తున్న పారిశుద్ధ్య కార్మికులు, వాటర్ మిన్ లు, ఎలక్ట్రిషన్,వాటర్ ట్యాంకర్ సిబ్బంది సుమారు 200 మందికి శీతాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని వారి ఇబ్బందులను కొంతవరకైనా తీర్చాలనే చిరు సంకల్పంతో స్థానిక కౌన్సిలర్ బొర్రా అనురాధ సురేష్ ఆధ్వర్యంలో వారికి స్వెటర్స్ అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా కౌన్సిలర్ బొర్ర అనురాధ సురేష్ మాట్లాడుతూ అతి త్వరలో పెద్ద అంబర్పేట్ లో లయన్స్ క్లబ్ ఏర్పాటు కాబోతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా విచ్చేసిన మోహన్ రావు, ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి, భాస్కర్, సంజీవరెడ్డి, లింగయ్య, రాజలింగం పాల్గొన్నారు.

# పండగ పూట యువకుడు విద్యుత్ షాక్‌తో మృతి...ముగ్గురికి తీవ్ర గాయాలు



కల్హే ర్ డిసెంబర్ 25 ప్రజా జ్యోతి



సంగారెడ్డి జిల్లాలోని కల్హే ర్ మండలం ఖాజా పూర్ గ్రామంలో పండగ వాతావరణం సమయం లో విషాద ఛాయలకు అలుముకున్నాయి ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఖాజాపూర్ గ్రామంలో క్రిస్మస్ వేడుకల సందర్భంగా చర్చ్ పై జండా ఎగరవేయడానికి కడుతున్న సమయంలో విద్యుత్ షాక్ తగిలి రానోలం సోఫాన్ (19) యువకుడు మృతి చెందాడు . విద్యుత్ షార్ట్ ఘటనలో మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిని నారాయణఖేడ్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. వీరిలో ఒకరిని మెరుగైన వైద్యం కోసం సంగారెడ్డి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు.చర్చ్ పై అపాయకరంగా ఉన్న విద్యుత్ తీగలను తొలగించాలంటూ గతంలోనే ఎన్నోమార్లు ఫిర్యాదు చేసినా, ఫలితం లేక నేడు విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ ప్రమాదం జరిగిందని గ్రామస్తులు ఆరోపించారు. భవిష్యత్తు అంధకారంలో నెట్టి మృతుని కుటుంబాలకు రోడ్డుపాలు చేసిన విద్యుత్ అధికారులకు పై ప్రభుత్వ యంత్రాంగం కఠినమైన చర్యలు తీసుకోవాలని కుటుంబ సభ్యులు .ప్రజలు కోరుతున్నారు

## మాజీ మంత్రి సబితను కలిసిన అంజన్ గౌడ్

**చేవెళ్ల డిసెంబర్ 25(ప్రజా జ్యోతి):**



మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రా రెడ్డిని బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు, ప్రభుత్వజూనియర్ లెక్చరర్ల సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కెప్టెన్ అంజన్ గౌడ్ బుధవారం నగరం లోని ఆమె నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి తిరుపతి ప్రసాదం అందజేశారు. బిఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ ప్రజా సమస్యలను పరిష్కరించడం లో అలుపెరుగని పోరాటం చేయాలని సబిత ఇంద్రారెడ్డి సూచించినట్లు అంజన్‌గౌడ్ తెలిపారు.

## బహుమతుల ప్రధానోత్సవం



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

రాష్ట్ర స్పోర్ట్స్ స్కూల్లో జరిగినటువంటి 50వ రాష్ట్రస్థాయి జూనియర్ మహిళల కబడ్డీ పోటీల్లో రంగారెడ్డి జిల్లా జట్టు ఫైనల్ లో నల్గొండ జిల్లా జట్టుపై ఆరుపాయింట్ల తేడాతో విజయం సాధించింది రంగారెడ్డి జిల్లా జట్టు 58 సాధించగా నల్గొండ జిల్లా జట్టు 52 పాయింట్లు సాధించింది, బహుమతి ప్రధానోత్సవంలో రంగా రెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తెలంగాణ కబడ్డీ సంఘము పెద్దలు జగదీశ్వర్ యాదవ్ ఎన్ ఎల్ సి ఎఫ్ డైరెక్టర్ డి రాజ్యలక్ష్మి ,తెలంగాణ కబడ్డీ సంఘము అధ్యక్షులు కాసాని వీరేష్ ప్రధాన కార్యదర్శి మహేందర్ రెడ్డి రంగా రెడ్డి జిల్లా కబడ్డీ సంఘము చైర్మన్ మద్ది కరుణాకర్ రెడ్డి అధ్యక్షులు రవి కుమార్ ,కార్యదర్శి సుధాకర్ రెడ్డి చంద్రమోహన్ మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గోపాల్ ముదిరాజ్ ఎమ్మా భాష చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధాని భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్పేయి జయంతి

**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 25(ప్రజా జ్యోతి )**



కుత్బుల్లాపూర్ నియోజక వర్గం రావుల శేషగిరి భారత్ మాతాకీ జై కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజుల రామారం డివిజన్లో మాజీ ప్రధాని భారతరత్న శ్రీ అటల్ బిహారీ వాజ్పేయి జయంతి సందర్భంగా మహనీయుడికి ఘన నివాళులు అర్పించిన ముఖ్య అతిథులు గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ గౌరవనీయులు పెద్దలు శ్రీ రావుల శేషగిరి కార్పొరేటర్ మాట్లాడుతూ అటల్ జి గొప్పతనాన్ని చాటి చెప్పడం జరిగింది.అణువణువు దేశభక్తి... తనువంతా పేద ప్రజానురక్తి మంచితనమే తన శక్తి... జఠిల సమస్యను సైతం ఓర్పుగా పరిష్కరించే యుక్తి దురంధరుడు అందరూ అభిమానించే నిత్య చైతన్య తేజో భాస్కరుడు శ్రీ అటల్ బిహారీ వాజ్పేయి కొనియాడారు. ఈ కార్యక్రమంలో గాజులరామారం డివిజన్ అధ్యక్షులు సాయినాథ్ నేత , జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు మురళీకృష్ణ డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు రేవతి సింగ్ , డివిజన్ నాయకులు జగదీష్ గుప్తా , గోవర్ధన్ ,విశ్వకర్మ అధ్యక్షులు జోగారావు , శ్రావణ్ , అవును స్వామి రాంబాబు రాంబాబు ,శారద ,భవాని పాల్గొనడం జరిగింది.

# ఘనంగా అటల్ బీహార్ వాజపేయి శతజయంతి వేడుకలు

**- కొప్పుల నరసింహారెడ్డి**

**ప్రజా జ్యోతి ఎల్బీనగర్ ప్రతినిధి**

అటల్ బిహారీ వాజ్‌పేయి దేశం కోసం చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుగా ఉంటాయి అని జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నరసింహారెడ్డి అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ భారతదేశంలోని అగ్ర ప్రముఖ నాయకులలో అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రత్యేకమైన స్థానం కలిగిన వారిలో ఒకరని చెప్పవచ్చు, ఈరోజు ఆయన 100వ జన్మదినం సందర్భంగా జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి మన్సూరాబాద్ చౌరస్తాలో వారి ఫోటోకి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించి వారు చేసిన సేవలను స్మరించుకుంటూ కొనసాగిద్దాం అటల్ బీహార్ వాజపేయి ఆశయాలను ఆచరణలో పెట్టాలని అనే నినాదాలు చేసి వేడుక నిర్వహించారు. ఈ



కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు,మహిళా మోర్చా నాయకులు మరయు కార్యకర్తలతో కలిసి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాతూరి శ్రీధర్ గౌడ్ పారంద సాయి రమేష్ ముఖ్య కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

## వాజ్పేయి సేవలు కొనియాడదగినవి బీజేవైఎం నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ రవీందర్ రెడ్డి

**- ఘనంగా వాజ్పేయి శతజయంతి ఉత్సవాలు**

**యాచారం, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి):**

బిజెపి అగ్ర నాయకులు భారత మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారి వాజపేయి శత జయంతి ఉత్సవాల్లో భాగంగా బీజేవైఎం నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ వన్నవాడ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో వాజ్పేయి చిత్రపటానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మా నాయకులు మాట్లాడారు. భారతజాతి గర్వించదగిన నేత వాజ్పేయి అని ఆయన ఆలోచన విధానాల వల్లే దేశం ప్రపంచ దేశాలతో అన్ని రంగాల్లో పోటీ పడుతుందని అన్నారు. బలమైన దేశ నిర్మాణం కోసం తన జీవితం అంకితం చేశారని ఆయన సేవలు కొనియాడదగినవన్నారు. అనంతరం ప్రభుత్వాసుపత్రిలో అనారోగ్యంతో ఉన్నవారికి పండ్లు, బ్రెడ్లు అందజేశారు. కార్యక్రమంలో



బీజేవైఎం రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పగడాల శ్రీశైలం, రాష్ట్ర నాయకులు శాంతి కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు బీరప్ప, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నడికుడి కృష్ణ, బిజెవైఎం మండల ప్రధాన కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# భద్రత కొరకు సీ.సీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

**- కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి**

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి**

మన్సూరాబాద్ డివిజన్ జడ్జెస్ కాలనీలో జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్,స్థానిక కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేసి కాలనీ సంక్షేమ సభ్యులతో కలిసి వారి సొంత డబ్బులతో ఏర్పాటు చేసుకున్న సీ.సీ కెమెరాలు ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి ఒక్క కాలనీలలో సీ.సీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వలన మనకు ఎంతో భద్రతగా కనిపించని మూడో కంటి లాగా పనిచేసే సీ.సీ కెమెరాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు.ముఖ్యంగా కొన్ని కాలనీలకు నా సొంతంగా ఇంతకుముందు ఉన్న మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎంపీ నిధుల నుండి వివిధ కాలనీలో సీ.సీ కెమెరాలు ఏర్పాటు చేయించడం జరిగింది. అదేవిధంగా ప్రస్తుతం ఉన్న మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ కూడా కొన్ని కాలనీల సీ.సీ కెమెరాలు ఏర్పాటు చేయాలి అని నిధుల మంజూరు కొరకు దరఖాస్తు



ఇవ్వడం జరిగింది తొందర్లోనే సాంక్షన్ వచ్చినానంతరం ఏర్పాటు చేయిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం సీఐ శ్రీనివాస్ ,కాలనీ సంక్షేమ సభ్యులు,బిజెపి నాయకులు పాతూరి శ్రీధర్ గౌడ్ పాదం సాయి మరయు కార్యకర్తల తదితరులు పాల్గొన్నారు.

# గిల్గాల్ చర్చిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**యాచారం, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి):**



క్రిస్మస్ సందర్భంగా ఎంబీ గిల్గాల్ చర్చిలో భారతి సిమెంట్ ఆధ్వర్యంలో కేక్, క్యాలెండర్ పంపిణీ చేసారు. కార్యక్రమలో పాల్గొన్న క్రిస్టియన్ పాస్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు చెరుకూరి రాజు మాట్లాడారు. మున్సిపాలిటీ, గ్రామపంచాయతి పరిదిలో చర్చిల నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలన్నారు. క్రిస్టియన్‌లకు ఏ రాజకీయ పార్టీలు సరైన అవకాశాలు ఇవ్వడం లేదని చర్చిలపై అనేక దాడులు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వం నిర్లక్ష్యం వహించకుండా చర్చిలు నిర్మించుకోవడానికి లీగల్ గా అనుమతులు ఇవ్వాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో క్రిస్టియన్ జనాభా దామాషా ప్రకారం నామినెటే పదవులు ఇవ్వాలి సరైన గుర్తింపు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో సెక్రటరీ కొండ్రు భాస్కర్, శ్రీహరి, మైకల్ కొండ్రు ,జోన, కొండ్రు అభి తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప ఆశీస్సులతో అందరూ సుభిక్షంగా ఉండాలి

**- చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య**

**- చందన వెల్లి గ్రామంలో పడిపూజలు పాల్గొన్న ఎమ్మెల్యే జిల్లా గ్రంధాలయ చైర్మన్**

**చేవెళ్ల డిసెంబర్ 25( ప్రజా జ్యోతి):**

అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు.చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం చందన వెల్లి గ్రామంలో నిర్వహించిన శ్రీ అయ్యప్ప మహాపడి పూజను గురు స్వామి ఉమా శంకర్ ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య, రంగారెడ్డి జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి పాల్గొన్నారు.అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ... అయ్యప్ప స్వామి చల్లని ఆశీస్సులు ప్రజలందరిపైన ఉండాలని, అందరూ సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సర్దానగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పిసరి సురేందర్



రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కావలి చంద్రశేఖర్, వివిధ గ్రామాల మాజీ సర్పంచులు మాజీ ఎంపిటిసిలు అయ్యప్ప స్వామి భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# జోగిపేటలో బజరంగ్దళ్ శౌర్య యాత్ర భారీ ర్యాలీ

**జోగిపేట: డిసెంబర్ 25,ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి : -**

సంగారెడ్డి జిల్లా ఆందోల్ కేంద్రమైన జోగిపేటలో బుధవారం బజరంగ్ దళ్ జ్యోతి ప్రజ్వలన అనంతరం భారీ బహిరంగ సభ నిర్వహించిన అఖిలభారత విశ్వహిందూ బజరంగ్ దళ్ శౌర్య యాత్ర కార్యక్రమానికి కొన్ని వేల మంది బజరంగ్ దళ్ కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు .ఈ శౌర్య యాత్రలో సంయోజక నాయకులు నీరజ్ ధొనేరియా జి తో పాటు బజరంగ్దళ్ రాష్ట్ర నాయకులు కార్యకర్తలు జైశ్రీరామ్ అంటూ ప్రైవేటు ఫంక్షన్ హాల్ నుండి మెయిన్ రోడ్లపై బజరంగ్దళ్ నినాదాలతో కొన్ని వేల మందితో భారీ ఎత్తునర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ దేశంలో హిందూ సాంప్రదాయాన్ని తప్పుడుతో పట్టించడానికి ఎన్నో రకాల కార్యక్రమాలు చేపట్టి హిందూ సంప్రదాయాన్ని కించపరుస్తున్నారని ప్రతి ఒక్క హిందు సాంప్రదాయాన్ని ప్రజల్లో తీసుకువెళ్లి ఇతర మతాలకు లొంగకుండా ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. జోగిపేటలో ఒక పోలీస్ అధికారి బజరంగ్ దళ్ యాత్రకు అనుమతి




రాకుండా ఉండడానికి ఎన్నో ప్రయత్నాలు చేశారని తప్పనిసరి పరిస్థితుల్లో కోర్టును ఆశ్రయించి అనుమతి పొందాల్సిన సమయం ఏర్పడిందని అన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు పవన్ కుమార్ క్షేత్ర బజరంగ్ దళ్ సంయోజక్ ధర్మ ప్రసాద్ ప్రముఖ మధుర నేని సుభాష్ చందర్ పాత్ర బజరంగ్దళ్ సంయోజక్ విభాగ సంఘటన కార్యదర్శి పి మల్లేశం సంగారెడ్డి జిల్లా బజరంగ్ దళ్ అధ్యక్షులు ప్రభు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మొయినాబాద్‌లో అటల్ బిహారీ వాజ్పేయి నివాళి అర్పించిన బిజెపి నాయకులు

**- నిబద్ధత కలిగిన నాయకుడు వాజ్పేయి**

**మొయినాబాద్ డిసెంబర్ 25(ప్రజా జ్యోతి):**

భారతరత్న మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్పేయి జయంతి సందర్భంగా మొయినాబాదులో బిజెపి నాయకులు పూలమాల వేసి నివాలర్పించినారు. అనంతరం భాస్కర హాస్పటల్లో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన కిసాన్ మోర్చ స్టేట్ కౌన్సిల్ మెంబర్ చన్వెల్లి ప్రభాకర్ రెడ్డి, కిసాన్ మోరా జిల్లా ప్రధాన కార్యదర్శి నరసింహారెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు గున్నాల గోపాల్ రెడ్డి, ఒబిసి జిల్లా ప్రధాన కార్యదర్శి అత్తపురం శ్రీనివాస్ లతో కలిసి మొయినాబాద్ మండలం ప్రధాన కార్యదర్శి తూర్పు మాధవరెడ్డి ఆధ్వర్యంలో వాజ్పేయికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జీవితకాలం వాజ్పేయి నిజాయితీ నిబద్ధతతో పార్టీకోసం పనిచేసిన నాయకుడని కొనియాడారు. అందికే ఆయన దేశ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచాడన్నారు. ఆయన ఉక్కు సంకల్పంతోనే



నేడు దేశంలో ప్రతి గ్రామానికి రోడ్డు మార్గాలు ఏర్పడ్డాయి అన్నారు. కార్యక్రమంలో సుధీంద్ర, రాజ మల్లేష్, శ్రీరాములు, మొయినాబాద్ మండలం ప్రధాన కార్యదర్శి తూర్పు మాధవరెడ్డి, దర్గా మహేందర్, లక్ష్మిపతి యాదవ్, మాదాపురం శ్రీకాంత్, అశోక్ యాదవ్, సంగిరి మల్లేష్, మాధవరెడ్డి, రాజిరెడ్డి, కుమ్మరి మహేందర్, ఎల్లేష్, గోపాల్ రెడ్డి, బాలకృష్ణ, కర్ణం సుధాకర్, చెన్నయ్య, విజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తా...

**- ఏ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి వితరణ**

**బాలానగర్, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి) :**

కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ అభివృద్ధి కోసం ఆలయ కమిటీ సభ్యులు విశేషంగా కృషి చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆలయ కమిటీ సభ్యులు దాతలను సంప్రదించడంతో ఒక్కరొక్కరుగా ముందుకు వచ్చి ఆలయ అభివృద్ధికి ధన, వస్తు రూపేణ సహాయ సహకారాలు అందజేస్తున్నారు. బాలానగర్ డివిజన్ పరిధిలోని చెరబండరాజునగర్ లో వెలసిన శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయం దినదినాభివృద్ధి చెందుతూ ఆంజనేయ భక్తులను ఆకర్షిస్తోంది. బుధవారం కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి విచ్చేసి ఆలయం అభివృద్ధి కోసం తన వంతు సహాయంగా రూ.80 వేలు నగదును అందజేశారు. ఈ సందర్భంగా యుగంధర్ రెడ్డిని శ్రీ ప్రసన్నాంజనేయ ఆలయ కమిటీ సభ్యులు పూల మాలలు వేసి ఘనంగా శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బాలానగర్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు ఆకుల నరేందర్ ముదిరాజ్, మట్టే ప్రసన్న కుమార్, స్వాతి, పలమారి రాజు, విజయ్ కుమార్, రమేష్, వెంకట్ రెడ్డి, దర్శన్, శ్రావణ్ కుమార్, సుజాత, తులసి, సోని, ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

## వివిధ శుభకార్యాల వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 25(ప్రజా జ్యోతి )**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ శంభిపూర్ నివాసులుజాజుల శ్రీనివాస్ కుమార్తె వివాహము మరియు గుమ్మడిదల అన్నారం నివాసులు పైనం లక్ష్మి నరసయ్య కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ.ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,మరియు స్థానిక నాయకులు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..

## ప్రేమ, ఆనందం, కరుణలతో కూడిన పండుగే క్రిస్మస్

**- ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 25(ప్రజా జ్యోతి )**

129 - సూరారం డివిజన్ స్కందానగర్ లోని “మరనాత బైబిల్ మిషన్ దేవాలయం” నందు రెవ.తిమోతి రాజు ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ పండుగ సెలబ్రేషన్స్ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ పాల్గొన్న మేడ్చల్ జిల్లా డి ఎస్ సి స్ చైర్మన్ మన్నే రాజన్న ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసిక్రైస్తవ సోదరులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రజలుక్రైస్తవసోదర,సోదరీమణులకుక్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు

**- మాజీ ఎమ్మెల్యే శ్రీశైలం గౌడ్**



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 25(ప్రజా జ్యోతి )**

మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ నివాసం వద్ద నియోజకవర్గం లోని ప్రజలు, యువజన నాయకులు, సంక్షేమ సంఘాల నాయకులు, కార్యకర్తలు, కాలనీవాసులు తదితరులు మర్యాదపూర్వకంగా కూన శ్రీశైలం గౌడ్ కలిసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... అందరం కలిసికట్టుగా ఉండేలా కుల మతాలకు అతీతంగా మన నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది..

## ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా హరికృష్ణ

చేవెళ్ల డిసెంబర్ 25(ప్రజా జ్యోతి):



ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా హరికృష్ణ ఎన్నికయ్యారు. సిద్దిపేటలో గత రెండు రోజులుగా జరుగుతున్న ఏబీవీపీ 43వ రాష్ట్ర మహాసభలలో చేవెళ్ల మండల పరిధిలోని ఊరెళ్ళ గ్రామానికి చెందిన హరికృష్ణ ను ఎన్నుకున్నారు. హరికృష్ణ కాకతీయ విశ్వవిద్యాలయంలో ఎంఏ ఎకనామిక్స్ విద్యను అభ్యసిస్తున్నారు. ఈ సందర్భంగా హరికృష్ణ మాట్లాడుతూ... నాపై నమ్మకం ఉంచి రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించిన రాష్ట్ర శాఖకు ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు. విద్యారంగ సమస్యలపై విద్యార్థుల సమస్యలపై పోరాడుతానని సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

## శ్రీనివాస్ యాదవును పరామర్శించిన సీపీఎం నాయకులు



(ప్రజాజ్యోతి డిసెంబర్25/తలకొండపల్లి)

తలకొండపల్లి మండలం మాజీ ఎంపీపీ బిఆర్ఎస్ నాయకుడు సిఎల్ శ్రీనివాస్ యాదవ్ తండ్రి విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు చీపిరి జంగయ్య చనిపోయిన విషయాన్ని తెలుసుకొని సిపిఎం నాయకులు కానుగుల వెంకటయ్య పిప్పళ్ళ శివశంకర్ జే పెంటయ్య టీ పోచయ్య వెల్జాల గ్రామంలోని వాళ్ల నివాసానికి వెళ్లి శ్రీనివాస్ యాదవును పరామర్శించి చీపిరి జంగయ్య యాదవ్‌కు నివాళుల ర్పించడం జరిగింది వారితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతంతో. గేదె మృతి

– దాదాపు 85 వేల రూపాయలు నష్టం



కల్హే ర్ 25 డిసెంబర్ ప్రజాజ్యోతి

సంగారెడ్డి జిల్లాలో కల్హే ర్ మండల కేంద్రంలో ప్రమాదవశాత్తు కరెంట్ షాక్ తగిలి గేదె మృతి సంఘటన కల్హేర్ మండల కేంద్రాని జరిగింది పేద రైతు కోడి సాయి గౌండ గ్రామ శివారులో పశువులు మేపుతుండగా ప్రమాదం జరిగింది. విద్యుత్ సరఫరా అవుతున్న కరెంట్ ట్రాన్స్ఫార్మర్కు తగిలి మరణించింది దాదాపురూ. 85 వేల విలువ చేసే గేదె మరణించిందని బాధితుడు తెలిపారు. నేను పేద రైతు. విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం వలన రక్షణ కంచన లేక పలు సందర్భాలలో పాడి పశువులు మృతి చెందిన సందర్భాలు చాలా ఉన్నాయి రైతుల ఆవేదన చెందుతున్నారు. కోడి సాయి గౌండ ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించాలని బాధితుడు కోరారు

## ఘనంగా భరత రత్న, స్వర్గీయ మాజీ ప్రధాని వాజ్ పాయ్ శత జయంతి వేడుకలు...

– పాల్గొన్న పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్

కూకట్ పల్లి, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి) :



భారత మాజీ ప్రధాని, భారతరత్న, భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ అటల్ బిహారీ వాజ్పేయి శతజయంతి వేడుకల్లో భాగంగా కూకట్ పల్లి భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్, వడ్డేపల్లి రాజేశ్వరరావుతో కలిసి వాజపేయి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘనంగా నివాళులర్పించారు. తదనంతరం కార్యాలయం ఎదుట నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని సందర్శించి రక్తంలోనే ప్రాణం ఉందని రక్తదానం చేసి ప్రాణదాతలను అభినందించారు. ఈ నేపథ్యంలో అన్ని దానాల కన్నా రక్తదానం చాలా గొప్పదనం తెలుపుతూ ఇంత మంచి కార్యక్రమం చేస్తున్న నిర్వాహకులను వారు అభినందించి రక్తదానం చేసిన వారికి గుర్తింపు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి అసెంబ్లీ ఇంచార్జ్ మాధవరం కాంతారావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నాయినేని సూర్యప్రకాష్ రావు, అర్చనపల్లి సూర్యారావు, అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్ రావు, మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కొడిచెర్ల మహేందర్, డివిజన్ అధ్యక్షులు మరియు కూకట్ పల్లి అసెంబ్లీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ..

కూకట్ పల్లి, డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి) :



తెలంగాణ రాష్ట్ర ప్రజలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మున్నూరు కాపు ఆత్మీయ బంధువుల అందరికీ ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ షాపూర్ నగర్ రైతు బజార్ రోడ్డు, పోస్ట్ ఆఫీస్, ఆదర్శ బ్యాంక్ పక్క రోడ్డు, టీఎస్ఏ కాలనీ లో ఉన్న శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారి ఆలయంలో మున్నూరు కాపు సంఘం ముఖ్య సలహాదారులు సగ్గిడి కృష్ణ, బూరుగుబావి హనుమంతరావు, శామీర్ పేట నర్సింగరావు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం మున్నూరు కాపు సంఘం నూతనంగా ఎన్నుకోబడిన అధ్యక్షులు ఆర్టీసీ లక్ష్మీనారాయణ, కార్యవర్గ సభ్యుల ఆధ్వర్యంలో నూతన కాలమాన క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు, 125 డివిజన్ గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి, 126 డివిజన్ జగద్గిరిగుట్ట కార్పొరేటర్ కోలుకుల జగన్, కాచిగూడ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు మణికొండ వెంకటేశ్వర రావు, తెలంగాణ రాష్ట్రం మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కొండ దేవయ్య, సికింద్రాబాద్ మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు ఆనంద్ కుమార్. వేములవాడ నిత్య అన్నదానం సత్రం ఉపాధ్యక్షులు చింతపండు భూమయ్య, బీజేపి నాయకులు నందనం దివాకర్, మామిళ్ళ శ్రీనివాసరావు, అడ్వకేట్ వర్మ చక్రపాణి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, బీసీ సంక్షేమ సంఘం, బీసీ జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు తెల్ల హరికృష్ణ, ఆకుల ప్రేమ్ కుమార్, ఆకుల భరత్, మైసిగారి వెంకట్రావు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ఉన్న మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు, ఆత్మీయ మున్నూరు కాపు బంధువులు అందరు అత్యధిక సంఖ్యలో పాల్గొని నూతన ఆంగ్ల సంవత్సర కాలమానము ఆవిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## శ్రీ చైతన్య కాలేజ్ కో ఆర్డినేటర్ కు స్టూడెంట్స్ ఘన సన్మానం

కుత్బుల్లాపూర్,డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి):



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని ప్రగతినగర్ లో ఉన్న శ్రీ చైతన్య కాలేజ్ బాయ్స్ క్యాంపస్ లో కో ఆర్డినేటర్ గా యస్. సత్యనారాయణ రెండు సంవత్సరాలు విధులు నిర్వర్తించి బుధవారం రోజున కాలేజ్ నుండి వెళ్లి పోతున్న సందర్భం లో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న 4 సెక్షన్ కు చెందిన స్టూడెంట్స్ ఘనంగా సన్మానించారు. ముందు గా శాలువా తో సన్మానించారు. ఈ సందర్భంగా స్టూడెంట్ మీసాల ప్రణీత్ మాట్లాడుతూ.. ఒక సంవత్సరం పాటు మాకు స్టడీ అవర్స్‌లో చదువు విషయం లో గానీ,మంచి సలహాలు,సూచనలు ఇస్తూ మా మంచి కొరకు ఒక కుటుంబం లో ఉన్నట్టు ఉండి ఈ రోజు వెళ్లి పోతున్న సందర్భం లో గుర్తింపుగా ఒక మెమోంటో మరియు ఒక పెన్ను గిఫ్ట్ గా ఇస్తున్నాము అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాలేజ్ ప్రిన్సిపాల్ యం.శ్రీనివాస్ రావు మరియు వైస్ ప్రిన్సిపాల్ కిషోర్ కేక్ కట్ చేసి ఇన్ని రోజులు మాతో సహకరించి విధులు చేసినందులకు సంతోషం అని అన్నారు.కో ఆర్డినేటర్ సత్యనారాయణ పిల్లలను ఉద్దేశించి మాట్లాడుతూ.. తెలియక పోవడం తప్పుకాదు. నేర్చు కోక పోవడం తప్పు. లోపాలు ఉండటం తప్పుకాదు,వాటిని సరిది ద్దుకోక పోవడం తప్పు అని అన్నారు.జీవితం లో విజయం సాధించాలంటే మీకు రెండు విషయాలు ఏమిటంటే జ్ఞానం మరియు విశ్వాసం అని అన్నారు.మీరు మంచిగా చదువు కొని,మీ పేరెంట్స్ యొక్క పేరును,మీ పేరును, కాలేజ్ యొక్క పేరును నిలబెడతారనీ కోరుకుంటున్నాను అని అన్నారు.ఈకార్యక్రమంలో వెంకటేష్,మల్లయ్య,పవన్, వినయ్ స్టూడెంట్స్ సిద్ధు, సాయిచరణ్,శ్రీశాంత్, బాచి,రాజశేఖర్, అనికెత్ రెడ్డి, శివ, లోకేష్,సాయికృష్ణ,విష్ణు, రిత్విక్,ఓంకార్,అంజన్న,అభిషేక్,జ్ఞానేశ్వర్ రెడ్డి టీచింగ్,నాన్ టీచింగ్ సిబ్బంది,స్టూడెంట్స్,సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఏసు చూపిన మార్గంలో నడుచుకోవాలి

**– తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**

యాలాల్ డిసెంబర్ 25 ప్రజా జ్యోతి

వికారాబాద్ జిల్లా యాలాల్ మండలం బెన్నూరు గ్రామంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి ఏసు పుట్టిన సందర్భంగా కేక్ కట్ చేసి అందరికీ శుభాకాంక్షలు తెలిపారు అనంతరం ఆయన మాట్లాడుతూ యేసు చెప్పిన మార్గంలో నడుచుకోవాలని సూచించారు ప్రేమ కరుణ దయ జాలి చూపే మహోన్నతమైన వ్యక్తి అని ఏసుప్రభు ను కొనియాడారు ఈ సందర్భంగా బెన్నూరు గ్రామంలో కమ్యూనిటీ హాల్ నిర్మించడం చేసుకోవడానికి సహకరించాలని పాస్టర్ విజ్ఞప్తి చేయడంతో అందుకు ఎమ్మెల్యే స్పందించి వెంటనే అధికారులకు ఆదేశించి వెంటనే పనులు చేపట్టేందుకు కృషి చేస్తానని అన్నారు అదేవిధంగా ప్రభుత్వం చేపట్టే సంక్షేమ కార్యక్రమాల్లో మొదటి ప్రాధాన్యతను ఇస్తామని అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో పెద్దముల్ మాజీ జెడ్పిటిసి దారాసింగ్ తాండూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి యాలాల పి ఎస్ ఎస్ చైర్మన్ సురేందర్



రెడ్డి కాంగ్రెస్ పార్టీ యాలాల మండల అధ్యక్షుడు నర్సిరెడ్డి తాండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ఎం రాజు ఉప్పరి మొగలప్ప కాసింకాంగ్రెస్ పార్టీ నాయకులు యాలాల్ బీసీ సెల్ అధ్యక్షుడు అమృతప్ప గురు రాజ్ జోషి వికాస్ జోషి హనుమంతు ముదిరాజ్ యాలాల మండలం మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అయ్యల భీమప్ప మాజీ కోఆప్షన్ జిల్లా అధ్యక్షుడు అక్బర్ బాబా తదితరులు పాల్గొన్నారు

## మానవాళిని మంచి మార్గంలో నడిపించడం కోసమే ఏసుక్రీస్తు ప్రభువు జన్మించాడు

**-శాంతియుతంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకోవాలని**
**-చర్చిలో అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయిస్తా**
**-తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

తాండూర్ డిసెంబర్ 25 ప్రజా జ్యోతి:

మానవాళిని మంచి మార్గంలో నడిపించడం కోసమే ఏసుక్రీస్తు ప్రభు ఈ లోకంలో జన్మించాడని తంఢ్రి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. నేటి యువత శాంతియుత మార్గాన్ని అనుసరించడం కోసం యేసు క్రీస్తు ప్రభువు సూచన క్రియలను పాటించాలన్నారు. బుధవారం రోజు ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలను పురస్కరించుకొని తాండూర్ మండలం అంతారం మెథడిస్ట్ చర్చిలో పాస్టర్ భాస్కర్, మార్వాడి బజార్ లోని మెథడిస్ట్ సెంట్రల్ చర్చిలో డిఎస్ కోట్రిక జనార్దన్ ల సమక్షంలో ఏర్పాటుచేసిన ప్రార్థన కూటమి సభకు తాండూర్ ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కేక్ ను కట్ చేసి క్రైస్తవులకు ఏసుక్రీస్తు జన్మదిన శుభాకాంక్షలతో పాటు నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చర్చిల అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని చెప్పారు ఈ లోకంలోని ప్రజలను శాంతియుత మార్గాన్ని



ఎంచుకోవాలనే దేవుని అజ్ఞాలు ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని మతాల కు చెందిన పండుగల వలెనే క్రిస్మస్ వేడుకలు జరుపుకొనుటకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, డిసిసిబి వైస్ చైర్మన్ రవి గౌడ్, క్రిస్టియన్ మైనార్టీ నియోజకవర్గ చైర్మన్ రోనాల్డ్ కిరణ్,, తాండూరు పట్టణ అధ్యక్షుడు అభిబ్ లాల, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ వడ్డే శ్రీనివాస్, నియోజకవర్గ ఏ బ్లాక్ అధ్యక్షుడు లొంక నర్సింలు,క్రైస్తవ సంఘ పెద్దలు మహిళలు పాల్గొన్నారు.

# దుర్గం చెరువులో ఘనంగా క్రీస్తు పుట్టిన రోజు వేడుకలు



మోమిన్ పేట్ డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి)

మోమిన్ పేట్ మండల పరిధిలో దుర్గం చెరువు గ్రామంలో యేసు క్రీస్తు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి ఉదయం నుంచి ప్రత్యేక ప్రార్థనలు ఆరాధనలతో వేడుకలు ప్రారంభమయ్యాయి క్రిస్టమస్ పండుగను పురస్కరించుకొని మండలంలో ని దుర్గం చెరువు గ్రామం ఫిలాడ్ల్ఫియా ప్రార్థన మందిరం చర్చిలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ వేడుకలలో దేవుని పాటలు సంతోష్ గీతాలు వాయిద్యాలతో దేవుని యొక్క వర్తమానాలు తెలియపరచిన వికారాబాద్ దైవ సేవకులు పీటర్ ఆధ్వర్యంలో సంగారెడ్డి నుండి ముఖ్య అతిథిగా వచ్చిన దైవ సేవకుడు బ్రదర్ కుమారు అన్న దుర్గం చెరువు గ్రామంలో



ఏసుక్రీస్తు పుట్టినరోజు సందర్భంగా గ్రామస్తులను ఏసుక్రీస్తు యొక్క ఆయన పుట్టుక గురించి వాక్యం ద్వారా బోధించడం జరిగింది చిన్నపిల్లలు సంతోషం క్రిస్టమస్ తాత దాన్సులు చేయడం జరిగిందని దేవుని మహిమ పరుస్తూ కార్యాన్ని కొనసాగించడం జరిగింది ఫిలదేలియా ప్రార్థన సంఘానికి దేవుని పేరేపైన నిమిత్తము దుర్గం చెరువు వెంకటేష్ గౌడ్ సంఘానికి కేకు మిక్సరు అరటిపళ్ళు దేవుని పేరేపన బట్టి ఇప్పించడం జరిగింది కార్యక్రమంలో సంఘం పెద్దలు భీమయ్య కృష్ణ మొగులయ్య తిమోతి సుందర్ రాజు సుధాకర్ దైవ సేవకులు వికారాబాద్ పీటర్ ఆదేశాల మేరకు సంగారెడ్డి నుంచి బ్రదర్ కుమార్ అన్నకు దుర్గం చెరువు సంఘస్తులు శుభాకాంక్షలు తెలిపారు

# భక్తిశ్రద్ధలతో క్రిస్మస్ వేడుకలు



యాచారం, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి):

గ్రామాల్లో క్రిస్మస్ వేడుకలు బుధవారం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చింతుల్లలో క్రైస్తవ సోదరులు క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పాస్టర్ జి ప్రవీణ్ మాట్లాడారు. ఆనందం,ప్రేమ,సంతోషాలను పంచేది క్రిస్మస్ అన్నారు. సర్వ మానవాళికి ఏసుక్రీస్తు బోధనలు అనుసరించియమన్నారు. క్రీస్తు జననం గూర్చి ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకు న్నాయి. వేడుకల్లో జి. ప్రవళిక, చైర్మన్ కొనింటి నరసింహ, సెక్రెటరీ విక్రమ్ అడ్వైజర్ రవి, యాదయ్య, కుమార్, ఎంబి ఫీల్డ్ డెలిగేట్స్ మన్ను రూపేందర్, బి. కుమార్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## మాల మహానాడు మండల కమిటీ ఎన్నిక

**– అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుగా గోపాల్, కృష్ణ**



యాచారం, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి):

మండల కేంద్రంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చిక్కుడు గుండాలు, నియోజక వర్గ కన్వీనర్ మారయ్య ఆధ్వర్యంలో ముఖ్య కార్యకర్తలసమావేశం సాయి శరణం గార్డెన్లో నిర్వహి ంచార ు .అనంతరం మాల మహానాడు మండల కమిటీ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా మండలి గోపాల్, ప్రధాన కార్యదర్శిగా లకుమల్ల కృష్ణ, కో కన్వీనర్లుగా మల్లేశం భానుచందర్ రాములు, కృష్ణ , కాశముల యాదయ్య, ధనరాజ్,స్వరూప శశికళ,సువర్ణలు ఎన్నిక య్యా రు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన గోపాల్ మాట్లాడుతూ రాబోవు రోజుల్లో మాలలకు జరగాల్సిన న్యాయం జరగకపోతే ఎస్సీవర్గీకరణపై తప్పుడు తీర్పులు వెలువడితే సహించేది లేదని,మాలలు అన్ని రంగాలలో ప్రాతినిధ్యం వహించాలని అన్నారు .

## జోగిపేటలో అట్టహాసంగా బజరంగ్ దళ్ శౌర్ దీక్ష



ప్రజా జ్యోతి సంగారెడ్డి జిల్లా డిసెంబర్ 25

వేలాది మంది హిందుయువకులు ఆర్ఎస్ఎస్ నినాదాలతో జైశ్రీరామ్ నామస్మరణలతో జోగిపేట పురవీధులు దదరిల్లిపోయాయి, ఈ సౌర యాత్ర బజరంగ్దళ్ జోగిపేట ఆధ్వర్యంలో కన్నుల పండుగ సాగింది, పట్టణంలోని వాసవి కళ్యాణ మండపం నుండి వేలాది మంది యువకులు పట్టణంలోని క్లాక్ టవర్ గౌని చౌరస్తా బసవేశ్వర స్టాచ్ పోలీస్ స్టేషన్ అంబేద్కర్ స్టాచ్ ల మీదుగా వాసవి కళ్యాణ మండపం చేరుకుంది, దీనికి జోగిపేట ఎస్సై పాండు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు, ఎలాంటి అఖిల భారతీయ నీరజ్ దునేరియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ రామ్ సింగ్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి పగడాల బాలస్వామి దుద్యాల మహారాజ్ శివయోగి గారు తెలంగాణ ధర్మ ప్రచార సుభాష్ చంద్ర గారు మరియు బజరంగ్ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## పెద్ద అంబర్ పేట్ క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొన్న దండెం రాం రెడ్డి

**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 25( ప్రజా జ్యోతి )**

క్రిస్టమస్ పర్వదినాన్ని పురస్కరించుకొని పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ 9వ వార్డులో గల బిలివర్ ఈస్టర్న్ చర్చిలో క్రిస్టమస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాస్టర్ దంపతులు రోజా, రమేష్ ఆహ్వానం మేరకు క్రిస్టమస్ వేడుకల్లో పాల్గొని స్థానిక కౌన్సిలర్ చల్లూరి మురళీధర్ రెడ్డి తో కలిసి క్రిస్టమస్ కేకును కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేసిన దండెం రామ్ రెడ్డి, అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న క్రైస్తవ సోదర సోదరీమణులకు ఆయన చేతుల మీదుగా నూతన వస్త్రాలు, బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్లాపూర్మెట్ పాస్టర్ సంఘం చైర్మన్ జయ కుమార్, దైవజ్ఞురాలు సుజాత, పాస్టర్ సైమన్, శ్రీనివాస రెడ్డి, తాతారావు, కృష్ణ, నగేష్, మోషే, విజయ్, రాజు, జగన్, మల్లికార్జున్, విజయ్ కుమార్, యోహాను, రవి కిరణ్, శ్రీను, అబ్రహం తదితరులు పాల్గొన్నారు.



## ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ జరుపుకునే పండుగ క్రిస్మస్

**-ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి**



**పరిగి, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి):**

పరిగి నియోజకవర్గంలో క్రైస్తవులు క్రిస్మస్ పండుగ ను వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పరిగిలోని మెథడిస్ట్ చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. చర్చిలో జరిగిన వేడుకల్లో ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాల్లో పాల్గొని క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రపంచంలో అత్యధిక మంది ప్రపంచ శాంతిని కాంక్షిస్తూ జరుపుకునే క్రిస్మస్ పండుగను క్రైస్తవులంతా సంతోషంగా చేసుకోవాలని కోరారు. అందరి సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు.

## ఘనంగా క్రీస్తు పుట్టిన రోజు వేడుకలు

**మోమిన్ పేట్ డిసెంబర్ 25 ప్రజా జ్యోతి**

మండల వ్యాప్తంగా క్రీస్తు పుట్టిన రోజు వేడుకలు ఘనంగా జరిగాయి ఉదయం నుంచి ప్రత్యేక ప్రార్థనలు ఆరాధనలతో వేడుకలు ప్రారంభమయ్యాయి(క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని మండలంలో ని మోమిన్ పేట్ మేక వనం పల్లి బూరుగుపల్లి టేకులపల్లి ఏన్క తల గోవిందాపూర్ వెల్చల్ మోరంగపల్లిఅమ్రాధి కలాన్ అమ్రది ఖుర్దు కొలుకుంద దుర్గం చెరువు ఎంకేపల్లి మేకవనంపల్లి గ్రామాలలో అంగరంగ వైభవంగా ప్రార్థన మందిరం లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి మండలం లోని టేకులపల్లి సిఎస్ఐ చర్చ్ లో సి ఎస్ ఐ సంఘం అంబేద్కర్ యూత్ సంఘం వారు కలిసి క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ వేడుకలలో దేవుని పాటలు వాయిద్యాలతో ఘనంగా జరుపుకున్నారు దైవ సేవకులు వాక్యాలను ప్రజలకు బోధించారు బైబిల్ గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని క్రీస్తు మార్గంలో నడవాలని భక్తులకు సూచించారు ఈ కార్యక్రమంలో సిఎస్ఐ సంఘం భక్తులు అంబేద్కర్ యూత్ సంఘం యూత్ ప్రెసిడెంట్ కట్ట ప్రసాద్ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు తదితరులు పాల్గొన్నారు

# క్రీడలకు అధిక ప్రాధాన్యత- ఎమ్మెల్యే టిఆర్ఆర్

**దోమ డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి) :**

దోమ మండలం ఐనాపూర్ గ్రామంలో జెడ్పిహెచ్ఎస్ పూర్వ విద్యార్థులు ఏర్పాటుచేసిన కీ.శే. జె.లక్ష్మారెడ్డి స్మారక రాష్ట్ర స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ క్రీడోత్సవాలకు డిసిసి అధ్యక్షులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా టిఆర్ఆర్ మాట్లాడుతూ...కీ.శే జె.లక్ష్మారెడ్డి సేవలను గుర్తు చేసుకున్నారు..తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని,యువతకు చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమని అన్నారు. క్రీడలు ఆడడం వల్ల శారీరక దారుఢ్యం, ఆరోగ్యంగా ఉండడానికి తోడ్పడతాయన్నారు. క్రీడాకారులకు అన్నదానం ఏర్పాటు చేసి క్రీడాకారులను ప్రోత్సహించిన పంచాయతీ సెక్రెటరీ భాస్కర్ గౌడ్ అభినందనలు తెలిపారు. క్రీడాకారులు తమ ప్రతిభను చాటి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే వాలీబాల్ ఆడుతూ క్రీడకారుల్లో ఉత్సాహాన్ని నింపారు. ప్రణాళిక ప్రకారం ఐనాపూర్ గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు భీమ్ రెడ్డి,డిసిసి ప్రధాన



కార్యదర్శి హనుమంతు ముదిరాజ్, అయినా పూర్ మాజీ సర్పంచ్ ఆశన్న గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలి విజయ్ కుమార్ రెడ్డి,గ్రంథాలయ డైరెక్టర్ బంగ్లా యాదయ్య గౌడ్,దోమ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, ప్రజా సేవకుడు భాస్కర్ గౌడ్, సీనియర్ నాయకులు జాఫర్, రాఘవేందర్,మొగులయ్య, రవికుమార్ గౌడ్,ఎర్ర రాములు,నల్ల రాజు,ఆనందం,బోయిని రఘు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,క్రీడాభిమానులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ ప్రధామంత్రి స్వర్గీయ అటల్ బిహారీ వాజపేయి 100 జయంతి వేడుకలు

**-రాష్ట్ర ఉపాధ్యక్షులు కార్యవర్గ సభ్యులు కరణం ప్రహ్లాద్ రావు**

**కులకచర్ల, డిసెంబర్ 25,(ప్రజా జ్యోతి )**

మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ఆఫీసు యందు మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి గారి 100 జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నాయకులు కార్యకర్తలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అటల్ జీ దేశ అభివృద్ధికి తన జీవితాన్ని అంకితం చేసి జన సంఘ్ నాయకుడిగా ,భారతీయ జనతా పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మూడు సార్లు ప్రధానమంత్రి గా తాను దేశానికి చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు ఈ కార్యక్రమంలో టెలికం అడ్వైజర్ కమిటీ మెంబర్ గణపురం వెంకటయ్య గౌడ్, దిశా అడ్వైజర్ కమిటీ మెంబర్ డాక్టర్ జానకి రామ్, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు సౌమ్య వెంకటరామిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్, మండల పార్టీ అధ్యక్షులు జెమిని సూర్యకాంత్, సీనియర్ నాయకులు సిహెచ్ చంద్రలింగం, సురేందర్ గౌడ్, బోయిని భీమయ్య, యువ మోర్చా అసెంబ్లీ కన్వీనర్ గడుసు మహిపాల్,



మండల ప్రధాన కార్యదర్శి గుడాల వెంకటేష్, ఓబిసి మోర్చ అధ్యక్షులు చలివేంద్రం మహేష్, గిరిజన ముర్చా అధ్యక్షులు మహేష్ నాయక్, మండల కార్యదర్శిలు కొండ ఆంజనేయులు, శ్రీశైలం, మండల ఉపాధ్యక్షులు పెరమళ్ళ వెంకటేష్, బిజ్జారం రామచంద్రయ్య, కాటనపల్లి మహిపాల్, రామకృష్ణ,రాజేందర్ నాయక్, పోలిముని నరేష్, పర్వతపురం కృష్ణయ్య, అంజిలయ్య, ప్రభాకర్, కంపిల్ల శ్రీనివాస్, పోలేముని ఆంజనేయులు, కంపిల్ల హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణం చేపట్టాలి ఎంఐఎం నియోజకవర్గ అధ్యక్షులు ఎస్కి. గుల్షన్

**కొడంగల్ డిసెంబర్ 25 ప్రజా జ్యోతి న్యూస్:**

కొడంగల్ పట్టణంలోని పాత పోలీస్ స్టేషన్ స్థానంలో ప్రభుత్వం నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణం చేపట్టాలని ఎంఐఎం నియోజకవర్గ అధ్యక్షులు అన్నారు. కోడంగల్ లోని ఎంఐఎం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ చిన్నదిగా ఉండటంతో పాటు సిబ్బంది ఉండేందుకు క్వార్టర్స్ లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. గతంలో ఉన్న పోలీస్ స్టేషన్ ను తొలగించిన స్థానంలో క్వార్టర్స్ నిర్మిస్తే పోలీస్ సిబ్బంది ఉండేందుకు సౌకర్యంగా ఉంటుం దన్నారు, క్వార్టర్స్ లేకపోవడంతో సిబ్బంది అద్దె ఇళ్లలో ఉండాల్సిన దుస్థితి నెలకొందన్నారు, నూతన పోలీస్ స్టేషన్ నిర్మాణం తో కొడంగల్ పట్టణ శివారులో హైవే పోలీస్ స్టేషన్ లో కొనసాగుతున్న సీఐ కార్యాలయంను కూడా ఇక్కడే ఏర్పాటు చేయాలన్నారు.



# బోంరాస్ పేట్ పోలీస్ స్టేషన్ కు మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి

**కోడంగల్ డిసెంబర్ 25 ప్రజా జ్యోతి న్యూస్ :**

కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి బుధవారం బొంరాస్ పేట్ పోలీస్ స్టేషన్ కు వచ్చారు. గత నెల 11న లగ చర్ల ఘటనలో ఎ1 నిందితునిగా ఉన్న ఆయనకు,నాంపల్లి కోర్టు బెయిల్ మంజూరు చేసిన విషయం తెలిసిందే.కోర్టు ఆదేశాల మేరకు,ప్రతి బుధవారం బొంరాస్ పేట్ పోలీస్ స్టేషన్ లో హాజరు కావాల్సి ఉండటంతో హాజరయ్యారు. అంతకుముందు బీఆర్ఎస్ నాయకులు మెట్ల కుంట చెక్ పోస్ట్ దగ్గరకు పెద్ద ఎత్తున చేరుకొని మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి కి స్వాగతం పలుకుతూ టపాకాయలు పేలుస్తూ, శాలువా, పూలమాలతో సన్మానించి బిఆర్ఎస్ శ్రేణులు, గిరిజన మహిళలు బొట్టు పెట్టి, ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చాంద్ పాష. యాదగిరి.నాయకులు మధుసూదన్ యాదవ్. దామోదర్ రెడ్డి. విష్ణువర్ధన్ రెడ్డి.సలీం.కోట్ల మహిపాల్.నారాయణరెడ్డి.సుదర్శన్ రెడ్డి. మహేందర్ రెడ్డి.దేశ్యానాయక్.తిరుపతయ్య.నర్మద కిష్టప్ప. ఎరన్ పల్లి శ్రీనివాస్. పకీరప్ప తదితరులు ఉన్నారు.

# 30న హకీంపేట్ లో సిపిఎం సభ

- హాజరుకానున్న మాజీ ఎంపీ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం
- రైతులపై పెట్టిన కేసులు ఎత్తి వేయాలి
- ఇండస్ట్రియల్ కారిడార్ కు ప్రత్యామ్నాయ భూములు చూసుకోవాలి
- రోటి బండా, పులిచెర్లకుంట తాండ లలో కరపత్రాల పంపిణీ
- సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్. మహిపాల్



**కొడంగల్ డిసెంబర్ 25 ప్రజా జ్యోతి న్యూస్ :::**

ఈ నెల 30న దుద్యాల మండలం హక్కింపేట గేటు వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ఇండస్ట్రియల్ కారిడార్ కు ప్రత్యామ్నాయ భూములను చూసుకోవాలని, రైతులపై కేసులను ఎత్తివేయాలని సభ నిర్వహిస్తున్నట్లు సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్. మహిపాల్ తెలిపారు. దుద్యాల మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ మాజీ ఎంపీ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జాన్ వెస్లీ, బిజీ నరసింహారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆర్. వెంకట్ రాములు లు ముఖ్యఅతిథిగా హాజరవుతున్నట్లు తెలిపారు, రోటి బండ, పులిచెర్ల కుంట తండా లలో ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేసినట్టు తెలిపారు, ఇండస్ట్రియల్ కారిడార్ కు ప్రత్యామ్నాయ భూములను ప్రభుత్వం చూసుకోవాలని, రైతులపై పెట్టిన కేసులను ప్రభుత్వం ఎత్తివేయాలని అన్నారు, సిపిఎం అభివృద్ధికి వ్యతిరేకం కాదని అభివృద్ధి పేరుతో పేదల భూములు లాక్కోవాలని చూస్తే ఊరుకునేది లేదన్నారు, నాగ చర్ల ఘటనలో హైకోర్టు అడ్వకేట్ తో గ్రామాలను సందర్శించి ఆరుగురు రైతులకు హైకోర్టులో వాదనలు వినిపించి ముందస్తు బెయిల్ ఇప్పించడం జరిగిందన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించే సభకు రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## వాజ్పేయి శతజయంతి వేడుక జరుపుకున్న మండల బిజెపి నాయకులు

**కొడంగల్ డిసెంబర్ 25 ప్రజా జ్యోతి న్యూస్ :**

కోడంగల్ మండలము చిట్లపల్లి గ్రామపంచాయతీ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల నాయకులు వాజ్పేయి శతజయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. అంతకుముందు భారతదేశ మాజీ ప్రధానమంత్రి బిజెపి నాయకుడు అటల్ బిహారీ వాజ్పేయి శతజయంతోసాని పురస్కరించుకొని వాజ్పేయి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా ని వాళ్ళు లర్పించారు . అనంతరం వారు మాట్లాడుతూ భారతదేశాన్ని ప్రపంచ అగ్రదేశాల సరసన నిలపడమే తన లక్ష్యమని అదే స్ఫూర్తిగా తను ప్రధానమంత్రిగా కొనసాగిన తరుణంలో భారతదేశాన్ని ప్రపంచ దేశాలకు భారతదేశం సత్తా ఏమిటో అను పరీక్షల ద్వారా తెలియజేశారని, దేశంలో ఆర్థిక రంగం పుంజుకోవడానికి తనదైన ముద్రవేశారని కొనియాడారు కార్యక్రమంలో మండల బిజెపి నాయకులు కౌటి బందెప్ప , కరాటే శ్రీనివాస్,



పాండురంగ , జగదీష్, శీను, దత్తు తదితర బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బషీరాబాద్ మండలంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు





**బషీరాబాద్ డిసెంబర్ 25 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండలంలో జీవన్గి, బషీరాబాద్, ఎక్మాయి,దామర్ చెడ్ పలు గ్రామాలలో క్రిస్మస్ సంబరాలు అంబరాన్నింటాయి, ప్రార్థన మందిరాలన్నీ రంగురంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు, కళకళలాడుతూ కనిపిస్తున్నాయి, మందిరాల్లో క్రీస్తు జననాన్ని వివరించేల బొమ్మలతో ఏర్పాటుచేసి ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. జీవన్గి మెథడిస్ట్ చర్చిలో క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు కీర్తనాలు పాడుతూ యువతీ యువకులు ఆనందోస్తంతో నృత్యాలు చేసి అలరించారు. చర్చి దైవ సేవకులు సీనియర్ పాస్టర్ ఆనందం, విజయ్ కుమార్, మోజస్, లోక రక్షకుడు ఏసుప్రభు వాక్యం బైబిల్ ద్వారా చక్కటి సందేశం ఇవ్వడం జరిగింది,సమస్త మానవాళికి ఏసుప్రభువు ఆశీస్సులు ఉండాలని ఆకాంక్షించారు. నిస్వార్థంగా ఏసుక్రీస్తు మార్గాన్ని అనుసరిస్తూ జీవించాలని కోరారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి తినిపించుకొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో రాజు, బెన్ హర్, రాజు ,మధు ,బాలకృష్ణ ,లక్ష్మణ్, కోటి, రాధాకృష్ణ ,ఎలిశం, ప్రసాద్ ,సురేష్ ,పద్మప్ప, చిన్న డింపు,అశోక్ ,రాజు, ప్రకాశం, నిక్కి, చిన్నకోటి, సాంబశివ, జగ్గప్ప, కార్తీక్, బసంత్ ,యువకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



**పరిగి, డిసెంబర్ 25 (ప్రజాజ్యోతి):**

పరిగి మండలం రాఘవపూర్ గ్రామంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుకున్నారు. గ్రామంలోని చర్చిలో క్రిస్మస్ వేడుకల్లో పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చర్చి సభ్యులు, స్థానికులు, మానవతా విలువలను చాటే క్రిస్మస్ పండుగ అందరు జరుపుకోవడం సంతోషంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, పరిగి మండల పార్టీ అధ్యక్షులు ఆర్ ఆంజనేయులు, సీనియర్ నాయకులు ప్రవీణ్ కుమార్ రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ భాస్కర్, డైరెక్టర్ హనుమంత్ రెడ్డి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రిస్మస్ పండుగ శాంతికీ నిదర్శనం

**–వికారాబాద్ మాజీ జెడ్పిటిసి ప్రమోదని రెడ్డి**



**తాండూర్ డిసెంబర్ 25 ప్రజా జ్యోతి:**

ప్రపంచమంతా జరుపుకునే క్రిస్మస్ వేడుకలు శాంతికి నిదర్శనమని వికారాబాద్ మాజీ జెడ్పిటిసి ప్రమోదిని రెడ్డి పేర్కొన్నారు. బుధవారం రోజు తాండూరు పట్టణంలోని మార్వాడి బజార్లో జరిగిన క్రిస్మస్ పండుగ వేడుకలలో ఆమె పాల్గొని క్రైస్తవులకు శుభాకాంక్షలు చెప్పారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తన కుమారుడు తాండూర్ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి పనిచేసిన రోజుల్లో అన్ని మతాల వారికి ప్రాధాన్యత నిస్తూ అందరితో స్నేహపురితంగా పండగలలో పాల్గొన్నారని చెప్పారు. నేడు జరుపుకునే యేసు క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకుని క్రైస్తవుల లో ఎనలేని ఆనందోత్సవం ఉంటుం దన్నారు. అలాంటి తరుణంలో మీతో పాల్గొనే అవకాశం కల్పించిన ఆ దేవుడికి కృతజ్ఞతలు చెబుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ నాయకులు రాకేష్ గౌడ్,క్రైస్తవులు పాల్గొన్నారు.

## అంబరాన్నింటిన క్రిస్మస్ వేడుకలు

**యాలాల్ డిసెంబర్ 25 ప్రజా జ్యోతి**



యాలాల మండల వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. దేవనూరు, లక్ష్మీ నారాయణ పూర్ చౌరస్తా తదితర చర్చిలలో క్రిస్మస్ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. దేవుని ఆశీస్సులను చర్చి ఫాదర్లు అందించి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సేవ త్యాగనిడిది శాంతి సౌభాగత్వం మొదలగునవి ఏసుక్రీస్తు మనందరికీ అందించిన సుగుణాలన్నారు. ప్రతి ఒక్కరూ సేవాభాన్ని అలవర్చుకొని యేసు చూపిన మార్గంలో నడుస్తూ ప్రతి ఒక్కరికి ఆదర్శంగా నిలవాలని అన్నారు. మనము ఏమీ ఆశించకుండా సహాయం చేయడమే ఏసుక్రీస్తు బోధనలతత్వమన్నారు. ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఈ సందర్భంగా యేసుక్రీస్తును ప్రార్థించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డైరెక్టర్ దేవనూర్ ఆశన్న మాజీ సర్పంచ్ శివకుమార్ మాజీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయ్యంగారి భీమయ్య మెట్టి కృష్ణతదితరులు పాల్గొన్నారు

## శుభ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జెడ్పిటిసి రాకేష్ మహారాజ్ స్వామి



**బషీరాబాద్ డిసెంబర్ 25 ప్రజా జ్యోతి**

బషీరాబాద్ మండలం దామర్ చెడ్ గ్రామానికి చెందిన రాజు గౌడ్ తమ్ముని ఆంజనేయులు గౌడ్ ఎంగేజ్మెంట్ కు బుధవారం రోజు మాజీ మంత్రి తనయుడు మాజీ జెడ్పిటిసి ఎం రాకేష్ మహారాజ్ స్వామి పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో సాయిలు గురుస్వామి, పవన్ గురుస్వామి, విశ్వనాథ్ గురుస్వామి, గ్రామ పెద్దలు బంధువులు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన జహీరాబాద్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్



**జహీరాబాద్, డిసెంబర్ 25( ప్రజా జ్యోతి న్యూస్ )**

ఝరాసంగం మండల కేంద్రంలో క్రీస్మస్ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి వర్యులు జహీరాబాద్ ఇన్ చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్ పాల్గొనడం జరిగింది. క్రీస్మస్ పర్వదినం సందర్భంగా మాజీమంత్రి వర్యులు డాక్టర్ ఏ చంద్రశేఖర్ క్రైస్తవ సోదరులతో కలిసి కేక్ కట్ చేసి క్రీస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జహిరాబాద్ పట్టణ అద్యక్షుడు కండెం నర్సింహులు, మండల అధ్యక్షులు హన్మంత రావు పటేల్ శ్రీనివాస్ రెడ్డి, యుత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు నరేష్ గౌడ్ ఖాజా మీయ మొయిజ్ ఇనాయత్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు చీరలు పంపిణీ

**– తెలంగాణ వికలాంగుల వేదిక రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి వసీమ**

**జహీరాబాద్, డిసెంబర్ 25( ప్రజా జ్యోతి న్యూస్ )**



సంగారెడ్డి జిల్లా ఝరాసంఘం మండలం కుప్ప నగర్ గ్రామంలో తెలంగాణ వికలాంగుల వేదిక రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి వసీమ ఆధ్వర్యంలో నిరుపేదలకు చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి తెలంగాణ వికలాంగుల వేదిక జిల్లా అధ్యక్షులు రాయ్ కోటి నరసింహులు హాజరై మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ సందర్భంగా నిరుపేదలైన మహిళలకు చీరలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఇలాంటి సేవ కార్యక్రమాలు మరెన్నో చేయాలని పేర్కొన్నారు. తనకు తోచిన విదంగా ఇతరులకు పంచిపెట్టడం లో చాలా తృప్తి ఉంటుందని అన్నారు. ఇలాంటి వాలకు దేవుని ఆశీర్వాదములు ఉంటా యని అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమతత్వం పంచినా కరుణామయుడు ఏసు దుర్గం చెరువు గ్రామంలో చిన్నారులతో కేక్ కటింగ్

**మోమిన్ పేట్ డిసెంబర్ 25 (ప్రజా జ్యోతి)**



మానవాళికి తన ప్రేమ తత్వముతో ప్రజల జీవితాలలో వెలుగును పంచిన కరుణామయుడు ఏసుక్రీస్తు అని దేవుడు మానవ రూపంలో మానవజాతి పాపాలను తొలగించడానికి భూమి పైకి వచ్చాడు అన్న కారణంగానే క్రిస్మస్ జరుపుకోవాలని అదే క్రిస్మస్ పండుగ ప్రధాన ఉద్దేశం అని ఆదేశానుసారం చిన్నారులకు చర్చిలో కేక్ కటింగ్ నిర్వహించారు క్రిస్మస్ వేడుకలు సందర్భంగా చిన్నారులకు డ్యాన్స్ ప్రోగ్రాం నిర్వహించి వారికి బహుమతులు అందజేశారు అనంతరం అందరికీ ప్రేమ పూర్వకంగా క్రిస్మస్ వేడుకల సందర్భంగా కేక్ పంచడం జరిగింది ఈ కార్యక్రమంలో భీమయ్య సుందర్ రాజు కృష్ణ తిమోతి సుధాకర్ దైవ సేవకుడు కుమార్అన్న. దైవ సేవకులు పీటర్ వికారాబాద్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యఅతిథి గౌండ్ల వెంకటేశం గౌడ్. మురళి గౌడ్. పాల్గొన్నారు

## క్రికెట్ టోర్నమెంట్ మెమోరియల్ క్రికెట్ పోటీలకు క్రీడాకారులకు ఆహ్వానం

**– కంబాలపల్లి హన్మన్న పటేల్**

**జహీరాబాద్, డిసెంబర్ 25( ప్రజా జ్యోతి న్యూస్ )**

కంబాలపల్లి హన్మన్న పటేల్ క్రికెట్ టోర్నమెంట్ మెమోరియల్ టెన్నిస్ బాల్ క్రికెట్ వేదిక ఝరాసంగం విలేజ్ - మండల్, జిల్లా సంగారెడ్డి జహీరాబాద్ టౌన్ గ్రామ స్థాయి టోర్నమెంట్ నిర్వహిస్తున్నారు ఈ టోర్నమెంట్ కి స్పాన్సర్ గా విజయ్ కుమార్ పటేల్ కమలపల్లి విజయ్ పటేల్ ఈశ్వర్ పటేల్ నియమించారు. టోర్నమెంట్ ప్రవేశ రుసుము 2100 /- డ్రా తేదీ 28 డిసెంబర్ ప్రారంభం 29 డిసెంబర్ 2024 నుండి అవుతుంది ప్రత్యక్ష స్కోర్ విజేత బహు మతి 50,000/- ట్రోఫీతో పాటు (నియమాలు - నియంత్రణ) అన్ని క్రీడా కారులను యూనిఫారమ్ తప్పనిసరి ఉండాలి. ఎంపైర్ డెసిషన్ అనేది ఫైనల్ డెసిషన్. ప్రతి మ్యాచ్ 8 ఓవర్లు . ఫైనల్ మ్యాచ్ 10 ఓవర్లు ఉంటుంది 2. ఓవర్ సర్కిల్.



ఆధార్ కార్డ్ కంపల్సరీ. మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ - మ్యాన్ ఆఫ్ ది సిరీస్ కప్. ప్రతి జట్టు ఒకే మండల్ నుండి 2 మంది ఆటగాళ్లను తీసుకోవాలి. మునిసిపాలిటీ బృందం అనుమ తించబడదు నిర్వహణ ఎంఏ. సద్దాం, ఎంఓ.మతీన్, మహబూబ్ జానీ, షేక్ సజావుద్దీన్ రన్నర్ బహుమతి 26,000/- ట్రోఫీతో మ్యాన్ ఆఫ్ ది సిరీస్ 2000/- ట్రోఫీతో పాటు ఆర్గనైజర్ జావీద్ ఇస్మాయిల్ టోర్నమెంట్ కు సంబంధించిన వివరాల కోసం ఈ నెంబర్లను. (6302394445) - (9949914395) సంప్రదించగలరు. ఆసక్తి కలిగిన క్రీడాకారులు తమ జట్టు క్రికెట్ టీం పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు.

## ముప్పిరెడ్డిపల్లి నుంచి కల్లకల్ వెళ్ళు రహదారి గుంతల మయం...

**– ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యం తో పలు ప్రమాదాలు**

**– మెదక్ లో రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. జిల్లా మొత్తంలో నా మెదక్ లో నేనా**

**– పారిశ్రామిక ప్రాంతం కావడంతో రాత్రివేళలో తరచు ప్రమాదాల గురవుతున్న ప్రజలు**

**మనోహరాబాద్, డిసెంబర్ 25 ( ప్రజా జ్యోతి )**




మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని పారిశ్రామిక ప్రాంతంలో రహదారి గుంతల మయంగా మారి నెలలు గడుస్తున్న అధికారులు తొంగి చూడడం లేదంటూ పలువురు ప్రయాణికులు పాదాచారులు ఆరోపిస్తున్నారు. నిత్యం రద్దీగా ఉండే కళ్ళకు ముప్పిరెడ్డిపల్లి నుంచి కాలాకల్ వెళ్ళు రహదారి గుంతల మయం కావడంతో పలు ప్రమాదాలకు గురవుతున్నామని రాత్రి వేళల్లో వెళ్లలేక ఇబ్బందులకు పాలవుతున్నామని పలువురు ప్రయాణికులు పరిశ్రమ నుంచి ఇళ్లల్లోకి వెళ్లే కార్మికులు వాపోతున్నారు. క్రిస్మస్ సందర్భంగా మెదక్ లో పర్యటించిన రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, గ్రామీణ సడక్ యోజన పేరుతో గ్రామాలకు మండలాలకు రోడ్ల ఏర్పాటు కోసం శంకుస్థాపన ప్రారంభించారు. ప్రారంభించిన నిధులతో మనోహరాబాద్ మండలంలోని ముప్పిరెడ్డిపల్లి నుంచి కళాకారు వెళ్ళు రహదారి కి ఆర్ అండ్ బి అధికారులు నిధులు మంజూరు చేసి. రోడ్లు ఏర్పాటు చేస్తారా అని పలువురు సందేహ పడుతున్నారు. ఇప్పటికైనా నిత్యం రద్దీగా ఉండే పారిశ్రామిక ప్రాంతం నుంచి ముప్పిరెడ్డిపల్లి కలకల్ వెళ్ళు రహదారి బాగు చేయాలని పలువురు కోరుతున్నారు.

## ఎమ్మెల్యే కె.మాణిక్ రావు కు క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు

**– ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్, బిఆర్ఎస్ నాయకులు**

**జహీరాబాద్, డిసెంబర్ 25( ప్రజా జ్యోతి న్యూస్ )**



క్రిస్మస్ పర్వదిన సందర్భంగా సెంట్రల్ చర్చ్ లో ప్రత్యేక ప్రార్థన అనంతరం శాసనసభ్యులు కోనింటీ మాణిక్ రావు కి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన ఉమ్మడి మెదక్ జిల్లా డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరాసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి,సీనియర్ నాయకులు నామ రవికిరణ్, మాజి పట్టణ అధ్యక్షులు యాకూబ్, మాజి కేతకి సంగమేశ్వర ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్, మాజి సర్పంచులు చిన్న రెడ్డి జగదీష్, యువ నాయకులు అశోక్ రెడ్డి, రాజ రమేష్ దీపక్, శశి, నాగన్న, సందీప్, జలీల్, అలి, నరేష్ రెడ్డి, సందీప్ నిఖిల్, నియోజకవర్గ బంజారా నాయకులు మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరు రాథోడ్, మాజి ఎంపీటీసీ ప్రేమ్ సింగ్, మోహన్ రాథోడ్, బానోత్ భీమ్రు రాథోడ్ భిమ్ రావ్, విజయ్ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో జరిగిన పలు వివాహాలలో పాల్గొన్న

**– శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్**

**జహీరాబాద్, డిసెంబర్ 25( ప్రజా జ్యోతి న్యూస్ )**

బుధవారం నియోజకవర్గంలోని (పి వి ఆర్ మంకల్ బంకెట్ హాల్, పద్మశాలి భవన్) పలు వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన శాసనసభ్యులు కోనింటి మాణిక్ రావు డిసిఎంఎస్ చైర్మన్ శివకుమార్ జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ, ఝరాసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, సీనియర్ నాయకులు నామ రవి కిరణ్, మాజీ పట్టణ అధ్యక్షులు యాకూబ్, మాజీ కేతకి సంగమేశ్వర ఆలయ చైర్మన్ నర్సింహ గౌడ్, మాజీ సర్పంచులు చిన్న రెడ్డి జగదీష్, యువ నాయకులు అశోక్ రెడ్డి, అలి, నరేష్ రెడ్డి,



సందీప్ నిఖిల్, నియోజకవర్గ బంజారా నాయకులు మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు హీరు రాథోడ్, మాజీ ఎంపీటీసీ ప్రేమ్ సింగ్, మోహన్ రాథోడ్, బానోత్ భీమ్రు, రాథోడ్ భీమ్ రావ్, విజయ్ రాథోడ్, తదితరులు పాల్గొన్నారు.

# మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం



**జహీరాబాద్, డిసెంబర్ 25( ప్రజా జ్యోతి న్యూస్ )**

నియోజకవర్గ ఝరాసంగం మండల్ పరిధిలోని కుప్పానగర్ గ్రామంలో గొల్ల కురుమ యాదవుల సంఘం అధ్యక్షుడు లక్ష్మణ్ ఆధ్వర్యంలో మల్లి కార్జున స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ధనసిరి ఆశ్రమ పీఠాధిపతి పాల్గొని స్వామివారి విశిష్టతను వివరించారు. కళాకారుల ఆట పాట కనువిందు చేసింది. గ్రామంలో చిన్న పెద్ద మహిళలు స్వామివారి దర్శించి తమ కోరికలను తెలచుకున్నారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు పండరినాథ్, శంకర్, నర్సింలు, సిధన్న, గైబన్న, సిద్దన్న, రామ్ చందర్, సంగన్న, వెంకటి, శివ కుమార్, రవీందర్, తదితరులు వున్నారు.

# వన దుర్గమ్మను దర్శించుకున్న సీఎం 750 కోట్ల పనులకు శంకుస్థాపన

**– విజయవంతంగా సిఎం టూర్**

**మెదక్ ప్రతినిధి (ప్రజాజ్యోతి )**

ప్రత్యేక విమానం ద్వారా ఏడుపాయలకి చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, రెవిన్యూ సమాచార పౌర సంబంధాల శాఖ మాత్యులు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పి. సి.సీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, వైద్య ఆరోగ్య శాఖ మాత్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహా, ఘనంగా స్వాగతం పలికిన మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, ఎంపీ రఘునందన్ రావు,జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్, జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు, నారాయణఖేడ్ ఎమ్మెల్యే, సంజీవరెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, అనంతరం పూర్ణ కుంభం తో స్వాగతం పలికి గర్భ గుడిలోకి తీసుకెళ్లిన ఆలయ పూజారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దుర్గ భవాని మాత కు పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేసి ఆలయ పూజారుల ఆశీర్వాదం తీసుకున్నారు.తర్వాత 750 కోట్ల పైచిలుకు రూపాయలతో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేసి మెదక్ చర్చికి బయలుదేరారు. ఏడుపాయలలో శంకుస్థాపన చేసిన పనుల వివరాలుమెదక్ నియోజకవర్గంలో వివిధ అభివృద్ధి పనుల కోసం రూ..750 .కోట్ల పైచిలుకు విలువైన పనులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఏడుపాయల లో శంకుస్థాపన మెదక్ ఇందిరా మహిళా శక్తి భవనం 5 కోట్లు ఏడుపాయలలో బీ టీ రోడ్డు, డివైడర్, హై మాస్ట్ లైట్ల



ఏర్పాటు కోసం రూ. 35 కోట్లు గిరిజన తండాలకు రూ. 45. 32 కోట్లతో రోడ్ల నిర్మాణంఆర్అండ్ బీ రోడ్ల నిర్మాణం పనుల కోసం రూ. 7. 44 కోట్లు శతాబ్ది వేడుకలు జరుపుకుంటున్న మెదక్ చర్చికి సుమారుగా 29. 1850 కోట్లరూపాయలు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ స్కూల్. 203కోట్లు స్వయంసహాయక గ్రూప్ లకు బ్యాంకు లింకేజ్ కోసం 100 కోట్ల రూపాయల చెక్కును ముఖ్య మంత్రి అందచేసారులి.

# ఖాదిరాబాద్ లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు





**అందోలు, డిసెంబర్25 (ప్రజాజ్యోతి):**

అందోలు నియోజకవర్గ పరిధిలోని ఖాదిరాబాద్ లో క్రిస్మస్ వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో పాల్గొన్న వట్ పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రతాప్ రమేష్ జోషి కేక్ కట్ చేసి క్రీస్తు అనుయాయులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కుల మత బేదాలు లేకుండా గ్రామంలో అన్ని వర్గాల ప్రజలు ఈ వేడుకల్లో పాల్గొనడం గ్రామ ఐక్యతను చాటుతుందని అన్నారు. తోటి వారిని ప్రేమించాలని చాటిచెప్పే ఈ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని, మంచిచెడుల్లో గ్రామస్తులంతా ఇలా ఐక్యంగా ఉండాలని అన్నారు. అన్ని వర్గాల ప్రజలు క్రిస్మస్ వేడుకల్లో పాల్గొనడంతో గ్రామంలో పండగశోభ వెల్లివిరిసింది. కార్యక్రమంలో వట్ పల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మన్నె ఈశ్వరయ్య, ఖాదిరాబాద్ గ్రామ అధ్యక్షులు పడమటి గాలయ్య మరియు గ్రామ ప్రజల పాల్గొన్నారు.

# శతజయంతి వేడుకల సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు గోపనపల్లి శివశంకర్



**– నవ భారత భీష్ముడు వాజ్పేయ్**

**అందోలు, డిసెంబర్25 (ప్రజాజ్యోతి):**

నవభారత నిర్మాణంలో వాజ్పేయి పాత్ర భీష్ముని వంటి శక్తివంతమైన పాత్ర అని వాజ్పేయి శతజయంతి వేడుకల సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు గోపనపల్లి శివశంకర్ అన్నారు. బుధవారం వాజ్పేయి శత జయంతి వేడుకల సందర్భంగా పార్టీ శ్రేణులు జోగిపేటలో వాజ్పేయి జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అటల్ జీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు శివశంకర్ మాట్లాడుతూ నవభారతాన్ని నిర్మించడంలో వాజ్పేయి పాత్ర ఎంతో శక్తివంతమైనదని అన్నారు. దేశాభివృద్ధికై ఎన్నో ఆర్థిక సంస్కరణల చేపట్టి ఆర్థిక వ్యవస్థను బలపరిచిన నేత, అణు పరీక్షలను నిర్వహించి దేశాన్ని శక్తివంతమైన దేశాల సరసన నిలిపిన గొప్ప దార్శనిక రాజకీయ దురంధరుడు, ఐక్యరాజ్య సమితిలో హిందీలో ప్రసంగించినతొలి వ్యక్తి, భారత రత్న అటల్ జీ అని కొనియాడారు. అటల్ జీ జయంతి సందర్భంగా పార్టీ శ్రేణులు పట్టణ సమీపంలోని అనాథాశ్రమంలో పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో ప్రభాకర్ గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు, గాజుల అనిల్, ఎం.సుమన్, ప్రభాత్, ఆంజనేయులు యాదవ్, ఎం.పాపయ్య, కట్ట రవికుమార్, గడ్డమీద రాజు, హరీష్, ఎన్.భూమయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఉప రాష్ట్రపతి ఘన స్వాగతం



కౌడిపల్లి ప్రజా జ్యోతి డిసెంబర్ 25

మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తునికి కృషి విజ్ఞాన కేంద్రంలో జరిగే ప్రకృతి, సేంద్రియ రైతు సమ్మేళనం లో పాల్గొనేందుకు చాపర్ ద్వారా బుధవారం తునికి కెవికెకు చేరుకున్న ఉపరాష్ట్రపతి శ్రీ జగదీప్ దన?డ్, రాష్ట్ర గవర్నర్ శ్రీ జిష్ణు దేవర్మ, కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి శ్రీ కిషన్ రెడ్డి లకు హెలిపాడ్ వద్ద పుష్పగుచ్చాలు అందించి ఘనంగా స్వాగతం పలికిన మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రి, రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవదాయ శాఖ మాత్యులు శ్రీమతి కొండ సురేఖ, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, ఎస్పీ ఉదయ్ కుమార్ రెడ్డి తదితరులు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న గ్రామ పెద్దలు మల్లికార్జున్ పటేల్



మనూర్ 25 డిసెంబరు,(ప్రజాజ్యోతీ):

నారాయణఖేడ్ నియోజకవర్గం మనూర్ మండల్ తొర్నల్ గ్రామంలో క్రైస్తవ మతస్తుల క్రిస్మస్ పండగ వేడుకల్లో ఘననియమైన ఉత్సాహంగా గ్రామపెద్దలు మల్లికార్జున్ పటేల్, ఆంబోజి, ఖలేద్ గ్రామస్తులు కలిసి ప్రత్యేక ప్రార్ధనలు చేసి కెక్ కాట్ చేసి క్రైస్తవ సోదర,సోదరీమణులకు అందరికీ శుభకాంక్షలు తెలిపారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



ప్రజా జ్యోతి, సిద్ధిపేట, కొండపాక :

కొండపాక మండలం కేంద్రంలో ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన జంజిరపు దుర్గయ్య కుటుంబాన్ని బుధవారం కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా చైర్మన్ కొమ్ము విజయ్ కుమార్ పరమర్శించారు. ఎల్లయ్య అకాల మరణం చాలా బాధాకరమన్నారు. విజయ్ కుమార్ తో పాటు ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర కార్యదర్శి ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు అనీల్ రెడ్డిలు దుర్గయ్య కుటుంబాన్ని పరామర్శించి పది వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఏర్పుల మల్లేశం, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు రవీందర్ గౌడ్, ఎన్ ఎస్ యు ఐ జిల్లా కార్యదర్శి కొమ్ము బాను చందు, నాయకులు శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# సేంద్రీయ సాగు పద్ధతులు బాగున్నాయి,సేంద్రీయ ఎరువులకు సంబంధించిన స్టాళ్లను పరిశీలించారు



- రైతులతో ముచ్చటించిన ఉపరాష్ట్రపతి గవర్నర్
- సేంద్రీయ రైతులతో సమ్మేళనం
- ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్
- రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ వర్మ తో కలిసి పర్యటన

కౌడిపల్లి ప్రజా జ్యోతి డిసెంబర్ 25

మెదక్ జిల్లాలో 655 మంది రైతు కుటుంబాలు సేంద్రియ సేద్యం చేపట్టి దేశంలోనే చరిత్ర సృష్టించారని భారత ఉప రాష్ట్రపతి జాగదీప్ ధనకర్ అన్నారు. ఈ గ్రామం చిన్నది కాదని, తనకు మార్గ దర్శకం పేర్కొన్నారు. ఈ గ్రామ రైతులు సేంద్రియ సాగులో తక్కువ సమయంలో ఎక్కువ అభివృద్ధి, మార్పు సాధించిందని కితాబు ఇచ్చారు. ఈ గ్రామ సేంద్రియ సాగు రైతులందరూ మూడు రోజుల పాటు ఢిల్లీలో తన స్వగృహనికి వచ్చి అతిధులుగా రావాలన్నారు. తనకు ఈ 655 మంది సేంద్రియ రైతులు, తునికి గ్రామ రైతులు ప్రత్యేక అతిధులని, వారిని మూడు రోజుల పాటు ఢిల్లీలో అతిధ్యం ఇస్తున్నానన్నారు. గ్రామీణ ఆర్థిక వ్యవస్థ వికాసానికి, జై జవాన్ జైకిసాన్ నినాదంతో లాల్ బహుదుర్ శాస్త్రి, జై జవాన్... జై కిసాన్.... జై విన్ నినాధంతో అటల్ జీ, జై జవాన్...జై కిసాన్.... జై విన్... జై అనుసంధాన్ నినాదంతో మోదీ కృషి చేశారన్నారు. త్వరలో భారత్, జపాన్, జర్మనీ దేశాలను వెనక్కు నెట్టి ప్రపంచంలో మూడవ ఆర్థిక వ్యవస్థగా అవిర్భవించబోతుందన్నారు. 2001 సంవత్సరంలో అప్పటి ప్రధాని వాజ్పాయ్ నేతృత్వంలో కిసాన్ దివస్ను ప్రకటించారని, త్వరలో అత్యంత వైభవంగా రజతోత్సవం నిర్వహించుకోబోతున్నాంన్నారు. దేశంలోని 730 పై చిలుకు కృషి విన కేంద్రాలు150 ఐకార్ సంస్థలు ఈ ఉత్సవాల్లో పాల్గొనాలన్నారు. భారత ఆర్థిక వ్యవస్థలో రైతుల భాగస్వామ్యం ఉంటేనే దేశం పురోభివృద్ధి చెందుతుందన్నారు. ఇంధన, సహజ వనరులను అవసరం మేరకే వినియోగించుకోవాలని సూచించారు. గ్రామీణ వ్యవస్థలో తమ గ్రామాల్లో పండించిన పండ్లు, కూరగాయలను యూనిట్గా ఏర్పాటు చేసుకుని అక్కడే విక్రయించుకోవాలని పిలుపునిచ్చారు. ఆ ప్రాంతంలోనే విక్రయించినట్లయితే.... ఆ ప్రాంత గ్రామీణ వ్యవస్థ అభివృద్ధి చెందుతుందన్నారు. కృషి విన కేంద్రాల్లో వేలాది సంఖ్యలో శాస్త్రవేత్తలు, తగిన ఆర్థిక వ్యవస్థ ఉన్నప్పటికీ అనుకున్న రితీలో రైతులను నూతన పద్దతులను వినియోగించుకునే విధంగా చైతన్య పరచడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో దాదాపు 10కోట్ల మంది రైతులు ఉన్నారని, ప్రభుత్వం కల్పించే సంక్షేమ ఫలాలు అందడం లేదని, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు రైతులకు అందే విధంగా కెవికె వంటి సంస్థలు భాధ్యత తీసుకోవాలన్నారు. ప్రభుత్వ విద్యుత్ సబ్సిడీ లపై ఆధారపడకుండా సోలార్ విద్యుత్ వినియోగించుకునే విధంగా రైతులను చైతన్యపరచాలని సూచించారు. భారత దేశ రైతులు సాగులో ప్రపంచంలోనే శ్రేష్టమైన రైతులుగా ఎదిగేందుకు కేవికేలు, ఐకార్లు కృషి చేయాలన్నారు. గాంధీ జీ స్వాదేశి నినాధ స్ఫూర్తితో ఫోకల్ ఫర్ లోకల్ను ప్రధాని మోదీ పిలుపునిచ్చారన్నారు. 1989లో విదేశి మారకద్రవ్య నిధులతో పోల్చుకుంటే ప్రస్తుతం 700 రేట్లు పెరిగిందన్నారు. రైతులు ఆందోళనలో ఉన్నారు... వారితో చర్చించి .... వారి సమస్యలను పరిష్కారం చూపాలన్నారు. భూ, వాయు, అంతరిక్ష, ఆకాశ మార్గాల్లో భారత్ దూసుకెళ్తుందన్నారు. ప్రతి భారతీయుడు జాతీయ వాధం పై విశ్వాసంతో ఉండాల్ని ఉప రాష్ట్రపతి సూచించారు.

# శేర్య యాత్రకై తరలిన రామదండు

అందోలు, డిసెంబర్25 (ప్రజాజ్యోతి):

బూదవారం జోగిపేటలో భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో జరిగిన శేర్య యాత్రకు చుట్టుపక్కల గ్రామాల నుండి భజరంగ్ దళ్ కార్యకర్తలు రామ దండులా తరలివచ్చారు. జోగిపేట పట్టణంలో జరిగిన ర్యాలీలో రాంసానిపల్లి బజరంగ్దళ్ సేన స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ర్యాలీకి వెలుతున్న సందర్భంగా వారు కాషాయపు రంగులో ఉన్న ప్రత్యేక దుస్తులను దరించి నినాదాలు చేస్తూ ర్యాలీగా బయలు దేరి వెళ్లారు. అనంతరం జోగిపేట పుర వీధుల్లో జరిగిన ర్యాలీలో పాల్గొని తమ ధర్మ నిష్టను చాటారు. ఈ సందర్భంగా శౌర్య యాత్రలో పాల్గొన్న భజరంగ్ దళ్ కార్యకర్తలు మాట్లాడుతూ తాము ధర్మం కోసం జరుగుతున్న ఈ శేర్య యాత్రలో పాల్గొనేందుకు స్వచ్ఛందంగా వచ్చామని అన్నారు. ధర్మ మార్గంలో పయనించే భజరంగీలుగా తమను తాము అభివర్ణించుకున్నారు. హనుమంతుని సైన్యం వలె దేశం కోసం ధర్మం కోసం ఎల్లప్పుడూ సిద్దంగా ఉండాలన్న వక్తల సందేశాలతో చైతన్యం పొందినట్లు తెలిపారు. వారు సూచించిన బాటలో నడుస్తున్నపుడు వచ్చే ఆటంకాలను ఎదుర్కోవడానికి కూడా తాము సిద్దంగా ఉన్నట్లు పేర్కొన్నారు.



# అవినీతి రిపోర్టు విమర్శ కాదు..

**ఏ శాఖలో ఏ స్థాయిలో ఉందని చూపడం**

**ప్రభుత్వ పనుల్లో ప్రజలను భాగస్వామ్యం చేయాలి**

**అధికారులకు రోస్టింగ్ ప్రకారం పోస్టింగ్ ఇవ్వాలి**

**ప్రతి ఫైలు ప్రభుత్వ వెబ్‌సైటులో పెట్టండి**

**యూత్ ఫర్ యాంటీ కరప్షన్ రిపోర్ట్ విడుదల చేసిన మాజీ సిబిఐ జేడీ లక్ష్మినారాయణ**

**హైదరాబాద్ :** అవినీతి నిర్మూలన కోసం యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ వినూత్న కార్యక్రమాలు చేస్తోంది. అందులో భాగంగా ప్రపంచ అవినీతి వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ అధికారుల అవినీతి, నాయకుల పనితీరుపై సర్వే నిర్వహించింది. ఈ సర్వే నివేదికను యూత్ ఫర్ యాంటీ కరప్షన్ ప్రధాన సలహాదారులు మాజీ సిబిఐ జేడీ లక్ష్మినారాయణ, సంస్థ ఫౌండర్ రాజేంద్ర పల్నాటి విడుదల చేశారు.మాజీ సిబిఐ జేడీ లక్ష్మినారాయణ మాట్లాడుతూఅవినీతి అనేది ప్రపంచాన్ని పట్టిపీడిస్తున్న సమస్య. అందుకని ట్రాన్స్‌పరేషన్ ఇంటర్నేషనల్ అనే సంస్థ ప్రతి సంవత్సరం ప్రపంచంలో ఉన్న దేశాలకు ఒక ర్యాంకు ఇస్తోంది దానిని సిపిఐ అంటారు. ప్రజల దృష్టిలో మా దేశంలో అవినీతి ఎంత ఉంది అనే దానిపై ర్యాంకింగ్ ఇస్తారు. ఈ ర్యాంకింగ్‌లో నార్వే, స్వీడన్, స్విట్జర్లాండ్ ఈ దేశాలు టాప్‌లో ఉంటాయి. అంటే ఆ దేశాలలో అవినీతి లేదు. ప్రపంచవ్యాప్తంగా మిగతా దేశాల్లో అవినీతి ఏలా తగ్గించాలి అనే దానిపై పరిశోధిస్తున్నారు. అవినీతి వలన ప్రభుత్వంలో ఉన్న అధికారులు సరిగ్గా పనిచేయరు. ప్రతి దానికి ఏదో ఒకటి ఆశిస్తారు. ఆ తర్వాత నాణ్యత కూడా లోపిస్తుంది. రోడ్లు వేస్తారు కాని అవి ఆరునెలల్లోనే పోతాయి దానికి ప్రధాన కారణం అవినీతి. కాబట్టి అవినీతి అనేది ప్రతి ప్రాంతంలో ఉంది. ప్రతి ప్రభుత్వ శాఖలో ఉంది.అవినీతి ఏ స్థాయిలో ఉందనే దానిపై యూత్ ఫర్ యాంటీ కరప్షన్ సంస్థ మన తెలంగాణ రాష్ట్రంలో వారు వారి వాలంటీర్ల ద్వారా సర్వే చేసి అవినీతి ఏలా ఉందనే దానిపై మళ్లీ ప్రభుత్వానికే రిపోర్ట్ అందజేస్తారు. ప్రభుత్వాలు దీనిపై చర్యలు తీసుకొని అవినీతి తగ్గించాలి. తెలంగాణలో ఈ సారి చేసిన సర్వేలో 14345మందిని సర్వే చేశారు. అన్ని వర్గాల వారిని, గ్రామ, పట్టణ, జిల్లా, నగరాల వారీగా అడిగారు. చాలా మంది బ్రోకర్ ద్వారా ఇస్తున్నారని చెప్పారు. మేము ఈ సర్వే ద్వారా ప్రభుత్వాన్ని ఎత్తి చూపడం లేదు. రిపోర్టు ఇలా ఉందని చెపుతున్నాం. ప్రభుత్వం కూడా ఈ రిపోర్టు చూసి అవినీతి నిర్మూలనకు ఏం చేయాలి అనేది ఆలోచించాలి.ప్రజలకు, అధికారులకు మధ్యలో ఉన్న కాంట్రాక్టును తగ్గించాలి. ఉదాహరణకు ఇన్‌కంటాక్స్ డిపార్ట్‌మెంటును చూస్తే దానిని ఫేస్‌లెస్ అంటారు. ఇంతకు ముందు ఆఫీసుకు వెళ్లాల్సి వచ్చేది. కాని ఇప్పుడు అంతా ఆన్‌లైన్‌లో జరిగింది. మేము ఈ రిపోర్టు ద్వారా ప్రభుత్వానికి చెప్పేది ఏంటంటే టెక్నాలజీ తీసుకురండి. అవినీతి నిర్మూలనకు యూత్ ఫర్ యాంటీ




కరప్షన్ ప్రభుత్వానికి సూచనలు చేస్తోంది. ప్రతి ఆఫీసులో ఉద్యోగి వెనకాల నేను లంచం తీసుకోను అని స్టిక్కర్ అంటించండి. ప్రభుత్వ కార్యాలయాలలో బ్రోకర్లు అనేది ఉండకూడదు. ప్రతి ఫైలు పారదర్శకంగా జరగాలి. ప్రభుత్వం ఫైల్స్ ఎందుకు దాచుకోవాలి. ప్రతి ఫైలు వెబ్‌సైట్‌లో పెట్టండి. అధికారులు ఏం చేస్తున్నారో ప్రజలు చూస్తారు. ట్రాన్స్‌పరెన్సీ కోసం ప్రభుత్వం ఈ విధంగా చర్యలు తీసుకోవాలి. ఎక్కడ కూడా క్యాష్ పేమెంట్ ఉండకుండా, డిజిటల్ పేమెంట్ పెట్టాలి. రిజిస్ట్రేషన్ ఆఫీసులో ప్రతి ఫైలు కూడా ఆన్‌లైన్‌లో పెట్టండి. అక్కడ ఏం జరుగుతుందో ప్రజలు చూస్తారు. థర్ పార్టీ కూడా ప్రభుత్వ కార్యాలయాల్లో ఇన్‌వాల్వ్ చేయండి.అవినీతి వల్ల బ్లాక్‌మనీ జనరేట్ అవుతోంది. దీని వల్ల ఎన్నికల్లో డబ్బు ప్రవహిస్తోంది. ఒక్కొక్క వ్యక్తి పదుల సంఖ్యలో కోట్లాది రూపాయలు పెట్టాలి. కేంద్ర ప్రభుత్వం వారి ఎన్నికల ఖర్చు 6800 కోట్లు అని చెప్పింది, కాని వారి ఇన్‌డైరెక్ట్‌గా పెట్టింది 1.25000 వేల కోట్లు రూపాయలు. ఇదంతా బ్లాక్‌మనీ. దీనికి ప్రధాన కారణం అవినీతి. ప్రభుత్వం అవినీతి నిర్మూలనకు ప్రజల నుంచి కూడా సలహాలు తీసుకోవాలి. ఇండిపెండెంట్ బాడీని ఏర్పాటు చేయాలి. రోడ్లు, ప్రాజెక్టులు నిర్మించేటప్పుడు దాని మానిటరింగ్ ప్రజలకు వదిలేయాలి. అనేక సంధర్భాల్లో మనం అవినీతిని తగ్గించే అవకాశం ఉంది. కాని దానికి కావాల్సింది చిత్తశుద్ధి. మాకు సంబంధించిన అధికారులకు పోస్టింగ్‌లు ఇవ్వడం అనేది ప్రభుత్వాలు మానుకోవాలి. ఎవరూ బాగా పనిచేస్తే వారికి రోస్టర్ పద్దతి ప్రకారం పోస్టింగ్ ఇవ్వాలి. ఈ రిపోర్ట్ ప్రభుత్వానికి విమర్శ కాదు. ఎందుకంటే అవినీతి ఉందనేది ప్రతి ఒక్కరికి తెలుసు, అది ఏ స్థాయిలో ఉందని అది అంచనా వేసి ప్రతి సంవత్సరం ఇవ్వడం జరుగుతోంది. ప్రభుత్వం దీనిని పాజిటివ్‌గా తీసుకొని ఇందులో ఏ విధమైన దిద్దుబాటు చెయ్యాలో ఆలోచన చేయాలి.ఈ రిపోర్ట్ ఆవిష్కరణలో యూత్ ఫర్ యాంటీ కరప్షన్ బృందం కొన్నె దేవేందర్, కొమటి రమేష్‌బాబు, ప్రదీప్ రెడ్డి, గీతానంద్, బత్తిని రాజేశ్, కొక్కుల ప్రశాంత్, నాగేంద్ర, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అటల్ బిహార్ వాజపేయి శత జయంతి

**దేవనకొండ :** దేవనకొండ మండల కేంద్రంలో స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణంలో మాజీ ప్రధానమంత్రి శ్రీ అటల్ బిహార్ వాజపేయి గారి శతజయంతి వేడుకలు స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణలో గ్రామ సర్పంచ్ మరియు కూటమి నాయకుల ఆధ్వర్యంలో మాజీ ప్రధాన మంత్రి భారతరత్న గ్రహీత అటల్ బిహార్ వాజపేయి గారి శతజయంతి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ ప్రధానోపాధ్యాయులు ఏ ఉచ్చురప్ప, టిడిపి మాజీ ఎంపీటీసీ ఆకుల వీరేష ,బిజెపి మండల అధ్యక్షుడు బోడ రవికుమార్ ,మాజీ సైనికులు రామాంజనేయులు, , మాజీ ప్రధాన మంత్రిని స్మరించు కుంటూ మాజీ ప్రధానమంత్రి అణు పరీక్షలు 1974 లో తొలిసారిగా అణుపరీక్ష జరిపిన విధానం గురించి భారతదేశం , లాహోర్ ఒప్పందం, కార్గిల్ యుద్ధము లో బాగంగా అధీనరేఖ దాటి పాకిస్తాన్ ఆక్రమించుకున్న ప్రదేశాలను భారత సైన్యం, భారత వాయుసేన సహకారంతో తిరిగి స్వాధీనపరుచుకుంది అలాగే జాతీయ రహదార్ల ప్రాజెక్టు, విదేశీ విధానం, ఆర్థిక సంస్కరణలు వంటి వాటిపై వివరించడం జరిగింది. అటల్ బిహారీ వాజపేయి శత జయంతి కార్యక్రమంలో మండల కూటమి నాయకులు , వార్డు మెంబర్స్ మరియు స్థానిక ప్రజలు పాల్గొని ఆయనకు నివాళులు అర్పించడం జరిగినది.

## జాలి, దయ, క్షమాగుణం మానవాళికి బోధించిన మహనీయులు ఏసుక్రీస్తు

**రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్.**

**గోదావరిఖని :** జాలి, దయ, క్షమాగుణం మానవాళికి బోధించిన మహనీయులు ఏసుక్రీస్తు అని రామగుండం మాజీ శాసనసభ్యులు పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. క్రిస్మస్ సందర్భంగా గోదావరిఖని పట్టణంలోని కల్వరి చర్చి, గౌతమినగర్ గ్లోరియస్ చర్చి లో ప్రార్థనలో మజీ ఎమ్మెల్యే చందర్ గారు పాల్గొన్నారు. క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈ క్రిస్మస్ మనందరికీ శాంతిని, సౌభ్రాతృత్వాన్ని, సహనాన్ని, క్షమాగుణాన్ని నేర్పుతుందన్నారు. ఎదుటివారి పట్ల జాలి, దయ, క్షమాగుణం కలిగి ఉండాలని ఏసుక్రీస్తు ప్రబోధించారన్నారు. తోటివారిని ప్రేమించండి, తోటి వారికి ఉపకారం చేయండి, పది మందికి సహాయం చేసినపుడే నీ జన్మ ధన్యమవుతుందని ప్రభువు చెప్పారన్నారు. తనను శిలువ వేసిన వారిని, తనను నానా మాటలు అన్నవారిని కూడా క్షమించండి అన్న గొప్ప దయామయుడు ఏసు క్రీస్తు అన్నారు. దేశంలో క్రిస్టమస్ పండుగను రాష్ట్ర పండుగగా జరిపిన ఒకే ఒక్క ముఖ్యమంత్రి తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు.

## యేసుక్రీస్తు బోధనలు నేటి మానవ జీవితానికి శాంతి మార్గం

**క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన జువ్వాడి కృష్ణారావు**

**కోరుట్ల :** యేసుక్రీస్తు బోధనలు నేటి మానవ జీవితానికి శాంతి మార్గం చూపుతాయని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు జువ్వాడి కృష్ణారావు అన్నారు..క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ పర్వదినం సందర్భంగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు శుభాకాంక్షలు తెలిపారు.బుధవారం పట్టణంలోని చర్చిలో జరిగిన కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు పాల్గొని క్రీస్తు జన్మదినం సందర్భంగా నిర్వహించే కార్యక్రమమే క్రిస్మస్ అని ఏసుక్రీస్తు సర్వ మానవాళి శాంతి సౌభ్రాతృత్వాలను కోరుకున్నారని నేడు ప్రజలందరూ కూడా శాంతి ప్రేమ సుఖ సంతోషాలతో జీవించాలని అన్నారు. యేసుక్రీస్తు బోధనలు నేటి మానవ జీవితానికి శాంతి మార్గం చూపుతాయని జువ్వాడి కృష్ణారావు అన్నారు. ఈ కార్యక్రమంలో చర్చ్ ఫాదర్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, నాయకులు వార్డు కౌన్సిలర్ ఎంబెరి నాగభూషణం, నాయకులు పుప్పాల ప్రభాకర్, ఎలిశెట్టి భూమారెడ్డి, మ్యాకల నర్సయ్య, ఎడ్ల రమేష్, చిలువేరి విజయ్, క్రైస్తవ సోదరులు, పాల్గొన్నారు

## ఒకే రీఛార్జ్ ప్లాన్లో నెట్ ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ వంటి ఓటిటి సేవలు

**బిఎస్ఎన్ఎల్ వినియోగదారులకు కొత్త కొత్త ఆఫర్లు**

**హైదరాబాద్ :** ఇటీవల టెలికాం సంస్థలు రీఛార్జ్ ధరలు పెంచడంతో దేశంలోని అనేక వినియోగదారులు బిఎస్ఎన్ఎల్ సిమ్ కు పోర్ట్ చేసుకున్న విషయం తెలిసిందే. దీని కారణంగానే బిఎస్ఎన్ఎల్ తమ వినియోగదారులకు కొత్త కొత్త ఆఫర్లను తీసుకువస్తుంది. బిఎస్ఎన్ఎల్ వినియోగదారులకు కంపెనీ భారీ శుభవార్త చెప్పింది. ఈ టెలికాం సంస్థ త్వరలో కొన్ని అద్భుతమైన ఆఫలను తీసుకువస్తుంది. ఇందులో భాగంగా ఒకే రీఛార్జ్ ప్లాన్లో నెట్ ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్ వంటి ఓటిటి సేవలను అందిస్తోంది.ఇటీవల ఎక్స్ వేదికగా బిఎస్ఎన్ఎల్ ఆస్క్ బిఎస్ఎన్ఎల్ ప్రచారాన్ని ప్రారంభించింది. దీనిలో చాలామంది వినియోగదారులు వివిధ ప్రశ్నలు అడిగారు. ఈ సమయంలోనే ఒక వినియోగదారుడు బిఎస్ఎన్ఎల్ లో ఓటిటి సేవలను ఎప్పుడు పొందుతాం అని ప్రశ్నించగా.. దీనిపై బిఎస్ఎన్ఎల్ స్పందిస్తూ.. త్వరలో నెట్ ఫ్లిక్స్, అమెజాన్ ప్రైమ్, ఇతర ఓటిటి సేవలు రానున్నాయని తెలిపింది. ప్రస్తుతం దీనిపై కసరత్తు చేస్తున్నామని తెలిపింది.బిఎస్ఎన్ఎల్ ఈ సిమ్ కూడా త్వరలో వస్తుందని కంపెనీ పేర్కొంది. తర్వాత సిమ్ కార్డ్ ని మార్చాల్సిన అవసరం ఉండదు. జియో, ఎయిర్ టెల్, ఐడియా రీఛార్జ్ ప్లాన్ల ధరలు భారీగా పెంచడంతో దేశంలోని సుమారు 55 లక్షలకు పైగా వినియోగదారులు బిఎస్ఎన్ఎల్ లో చేరిన విషయం తెలిసింది. దీని కారణంగా వినియోగదారులను ఆకర్షించేందుకు అనేక సరసమైన ప్లాన్లను బిఎస్ఎన్ఎల్ తీసుకువస్తోంది

## ఘనంగా క్రిస్టమస్ వేడుకలు

**వనపర్తి :** క్రిస్మస్ పర్వదినం సందర్భంగా వనపర్తి పట్టణంలోని కల్వరి టౌన్ చర్చి యందు క్రిస్ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి ఈ సందర్భంగా కల్వరి టౌన్ చర్చ్ పాస్టర్ జాన్ రాజు గారు ఏసుక్రీస్తు జననము గురించి బోధిస్తూ సువార్త ప్రకటించారు, అంతకుముందు ఉదయం ఏడు గంటలకు వనపర్తి పట్టణంలోని నర్సింగాయపల్లి దగ్గర ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంచిపెట్టారు, అనంతరం క్రైస్తవులందరూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు, ఈ కార్యక్రమంలో కల్వరి టౌన్ చర్చ్ పాస్టర్ జాన్ రాజ్, చర్చి సెక్రటరీ గంధం ప్రసాద్, డి యాకోబు, కే కేశవులు, జాన్ మార్క్, గిద్యోను, గంధం పరంజ్యోతి, డీ జాను, డి రవికుమార్, జీడి ప్రభాకర్, గంధం భాస్కర్, గంధం రంగస్వామి, అరుణ్,గంధం రాజు, గంధం దాసు, టీచర్ ప్రసాద్, జీ రవి,గొర్ల దాసు, పాస్టర్ అమ్మ గ్రేస్ జాన్, రజిని, సువర్ణ, రేణుక, సుగుణ, కమల, బాలేశ్వరమ్మ, బాలమణి, , జయమ్మ, ఇందిరా, లతా, ఏమి మా, క్రిస్మస్ కేక్ కట్ చేసి హ్యాపీ హ్యాపీ క్రిస్మస్ మేరీ మేరీ క్రిస్మస్ అని శుభాకాంక్షలు తెలుపుకున్నారు.